

16లో...

## ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్‌లోనే చేపట్టాలి

- కలెక్టర్ వి.పి. గౌతమ్

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 39




# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 11, ఏప్రిల్ 2023 16 పేజీలు




## తండ్రిలా భావిస్తే.. తడి గుడ్డతో..

# గొంతుకోశావ్

వివరాలు 2లో..

గొర్రె కసాయిని నమ్మినట్లు నమ్మాను

మేడిపండువని తెలుసుకోలేక పోయాను

తోటి ఎంపీలు చెబుతున్నా పెడచెవిన పెట్టాను

రాజకీయంగా సమాధి చేయాలనుకున్నారు

ప్రజల ఆశిస్సులు ఉన్నంతకాలం నన్నేమీ చేయలేరు

మీ పార్టీ తరపున ఒక్క ఎమ్మెల్యే కూడా అసెంబ్లీ గేటు దాటరు

విలేకరుల సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

జీవితంలో నా తండ్రి పాదాలను తప్ప వేరెవరి పాదాలనూ తాకలేదు.. కానీ తండ్రిలా భావించి నీ కాళ్లు మొక్కాను.. గొర్రె కసాయివాడిని నమ్మినట్లు నేను నిన్ను నమ్మాను.. నీవు స్వీట్ సీఎంవి.. కేవలం నీ మాటల్లోనే తీపి ఉందని ఆలస్యంగా తెలుసుకున్నాను.. పార్టీ నుండి బహిష్కరించినందుకు కృతజ్ఞతలు.. ఇప్పుడు రావణాసురుడి చెర నుండి భద్రాద్రి రామయ్య సన్నిధికి చేరినంత ఆనందంగా ఉందంటూ ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. పొంగులేటిని బీఆర్ఎస్ నుండి బహిష్కరిస్తూ ఆ పార్టీ కేంద్ర కమిటీ ప్రకటన చేసిన అనంతరం ఆయన ఖమ్మంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన ఆవేదనను పంచుకున్నారు. పార్టీలో చేరిన కొత్తలో ఆరు నెలలు కొత్త పెళ్లి కొడుకుగా భావిస్తారు. ఆ తర్వాత అసలు సినిమా ఉంటుందని తోటి బీఆర్ఎస్ ఎంపీలు చెబితే నవ్వుకున్నానని కానీ ఐదు నెలలకే సీఎం కేసీఆర్ నిజస్వరూపం చూపించారని ఆరోపించారు.



## దగాపడ్డ వాళ్లమంతా దండుకడతాం

వివరాలు మెయిన్‌లో..

కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ ఏకమవుతున్నాయి

అవినీతి లెక్కలన్నీ ప్రజా క్షేత్రంలో తేలుస్తాం

# చెరువుల హద్దుల్లోని పట్టాభూములకూ హక్కులు

అనధికారిక అవసరాలకు భూసేకరణ అనివార్యం

ఇరిగేషన్ నిర్మాణాలన్నీ అధికారికంగా ఉండాలి

హైకోర్టు పూర్వపు తీర్పుతో బాధితులకు ఊరట



2లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట పట్టణంలో., సాగునీటి చెరువులకు ఆనుకుని ఉన్న కొన్ని పట్టా భూముల విషయంలో అనేక సాంకేతిక అవరోధాలు, ఆయా పట్టాదారులకు సంకటంగా మారాయి. “ చెరువు శిఖం, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ” ఈ మూడురకాలైన ఆంక్షల నేపధ్యంలో ఇరిగేషన్ ట్యాంకులకు హద్దులుగా ఉన్న రైతులు అయోమయంలో నలిగిపోతున్నారు. ఆయా చెరువుల ఖచ్చితమైన విస్తీర్ణం ( రెవెన్యూవారి ద్వారా కేటాయించబడినది ) ఎంతయితే ఉంటుందో.,దాన్ని మాత్రమే ఫుల్‌ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టిఎల్) అంటారనే విషయం తెలియంది కాదు. దానికి అనుకుని ఉన్న ఏతరహా పట్టాభూమి అయినా, ఆ అంచునుంచి చెరువులకు నిర్దేశించిన విస్తీర్ణం ప్రాతిపదికన బఫర్ జోన్‌గా నిర్ధారింపబడుతుంది. ఉదాహరణకు ఒక సాగునీటి చెరువు విస్తీర్ణం 10 హెక్టార్లు లేదా అంతకుమించి ఉంటే



2లో..

# ఆదివాసీల అరణ్య రోధన

డ్రోన్ హెలికాప్టర్ దాడులను నిలిపివేయాలి

దండకారణ్యంలో ఆదివాసీల అందోళన

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన గళం

# తండ్రిలా భావిస్తే.. తడిగుడ్డతో గొంతుకోశావ్

(మొదటి పేజీ తరువాయి..)

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఖమ్మం ఎంపీగా ఉన్న తనను టీఆర్ ఎస్‌లో చేర్చుకోవడానికి మీరు ఎంత ప్రాధేయపడ్డారో మరిచి పోయారా అని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ స్వయంగా తన ఇంటికి వచ్చి తనను నమ్ముకున్న వారందరికీ తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్లిన విషయాన్ని తండ్రీ కొడుకులు గుర్తు చేసుకోవాలని అన్నారు. పాలేరు ఉప ఎన్నికల్లో తన అవసరాన్ని గుర్తించి పార్టీలోచేర్చుకునే వరకూ మీరు పడిన ఆరాటం గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. టీఆర్ఎస్‌లో చేరిన నాటి నుండి తనకు ఎదురైన అవమానాలు, ఇబ్బందులు గురించి వాపోయారు..

పొంగులేటి మాటల్లోనే..



### తోటి ఎంపీలు ముందే చెప్పారు..

టీఆర్ఎస్‌లో చేరిన కొత్తలో ఢిల్లీలో తోటి ఎంపీలందరూ నన్ను కొత్త పెళ్లికొడుకు అంటూ సంభోదించేవారు. నాకు అర్థం కాక అడిగాను, అప్పుడు చెప్పారు వాళ్లు.. టీఆర్ఎస్‌లో ఎవరు చేరినా సీఎం కేసీఆర్ వారిని ఆరు నెలల పాటు కొత్త పెళ్లికొడుకుగా చూసుకుంటారు. కాలు కింద పెట్టనంతగా గౌరవిస్తారు. ఆరు నెలల తర్వాత అసలు విషయం తెలుస్తుందని చెప్పారు. నేను నవ్వేసి వదిలేశాను. కానీ నాకు ఐదు నెలల్లోనే ఆయన నిజస్వరూపం తెలిసొచ్చింది. గొర్రె కసాయిని నమ్మినట్లు నేను కేసీఆర్ ను నమ్మి మోసపోయానని అర్థం చేసుకున్నా కానీ నన్ను నమ్ముకున్న వారి కోసం అవమానాలను భరిస్తూ ఇన్నాళ్లు నెట్టుకొచ్చాను.

### వాళ్లనే ముంచారు.. నేనెంత

కేసీఆర్‌ను అంచనా వేయడంలో నేను పూర్తిగా విఫలమయ్యాను. జయశంకర్ సార్, కోదండరాం, నరేంద్ర, విజయశాంతి, ఈటల రాజేందర్ వంటి నేతలనే వాడుకొని వదిలేసిన చరిత్ర ఉన్నా నేను గుడ్డిగా నమ్మాను. అందుకు ప్రజలు నన్ను క్షమించాలి. నా వరకు వస్తేగాని నా కళ్లు తెరుచుకోలేదు. ఆయన మేడిపండు.. స్వీట్ సీఎం.. మాటల్లో ఉన్న తీపి చేతల్లో ఉండదు. ఈ జ్ఞానోదయం కావడానికి నాకింత సమయం పట్టింది. అయినా ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులనే ఊహల ప్రపంచంలో ఊరేగించి వదిలేశారు. ఇక నేనెంత.

### గెలిస్తే మీరు.. ఓడితే నేనా?

స్థానిక సంస్థల ఎన్నికల నుండి, సింగరేణి ఎన్నికల వరకు పార్టీ విజయం కోసం కష్టపడ్డాను. దసరా పండుగకు కూడా ఇంటి మొకం చూడకుండా 32 రోజులు సింగరేణి ఎన్నికల బాధ్యతలు చూశాను. గెలిచాక బొకే తీసుకుని సీఎం దగ్గరకు వెళితే బొకేలు ఎందుకంటూ గట్టిగా కౌగిలించుకున్నారు. ఈ విజయం చాలా గొప్పదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ నాయకులెవరూ పట్టించుకోకపోవడంతో పూర్తి బాధ్యత తీసుకొని కష్టపడ్డాను. ఆర్థికంగా కూడా అభ్యర్థులకు అండగా నిలిచాను. అయితే ఎన్నో విజయాలు అందించినందుకు ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు ఓటమికి నేనే కారణమని నిందవేశారు. ఓటమిపై పోస్టుమార్టం చేసుకోవాల్సింది పోయి నన్ను కారకుడిని చేశారు.

### తాతా మధూ మరిచావా?

స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పుడు గొప్పలు చెప్పుకునే నేతలెవరూ ముందుకు రాని సమయంలో నేను ముందుకు నడిచాను. ఆ సమయంలో ఇప్పుడు పార్టీ అధ్యక్షుడిగా ఉన్న తాతా మధు నాకు ఫోన్ చేస్తే ఆయన స్వగ్రామమైన పిండిప్రోలుకు కూడా డబ్బులు పంపించాను. చేసిన సాయం మరిచి ఇప్పుడు నేతలే నాపై అవాకులు చవాకులు పేలుతున్నారు.

### పార్టీ ప్లీనరీకి రూ. 2కోట్లు

టీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ అంటే రూ. 2కోట్లు ఇచ్చాను. పార్టీకి నేనిచ్చింది ఎంత? పార్టీ నాకిచ్చింది ఎంత అన్నది లెక్కలు తేల్చడానికి నేనెప్పుడూ సిద్ధమే. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందే నేను మొదటి శ్రేణి కాంట్రాక్టర్‌ను. ఇప్పటి సీతారామ ప్రాజెక్టు పనులకు లెస్‌లో టెండర్ వేసినా మాకు రాకుండా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు.

### నోరు తెరచి అడిగినా ఒక్క సీటు ఇవ్వలేదు

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనను నమ్ముకున్న నాయకుల కోసం కొన్ని స్థానాలు అడిగాను. ఖమ్మం కార్పొరేషన్‌లో ఆరు స్థానాలు అడిగితే కనీసం ఒక్కటి కూడా ఇవ్వలేదు. మిగిలిన మున్సిపాలిటీల్లోనూ అదే పరిస్థితి. నాకు ఎంపీ సీటు ఇవ్వకపోయినా పర్లేదు నేను నన్ను నమ్ముకున్న వాళ్ల కోసం పార్టీని ప్రాధేయపడినా పట్టించుకోలేదు. చివరకు రాజ్యసభ సీటు ఇస్తామని నమ్మించి కూడా హ్యాండ్ ఇచ్చారు.

### కళ్యాణం చేసినా కళ్లు కుట్టాయి

నా కొడుకు పెళ్లిని నన్ను అభిమానించే జనం నడుమ ఖమ్మంలో చేశాను. రెండున్నర లక్షల మంది వచ్చి దీవించారు. ఈ పెళ్లిని కూడా రాజకీయ కోణంలోనే చూశారు. పెళ్లికి వచ్చిన అభిమానుల్లో కొందరు కాబోయే సీఎం పొంగులేటి అంటూ నినాదాలు చేస్తే అవి వీడియోలు తీసి ముఖ్యమంత్రికి పంపారు. మా ఇంట్లో పెళ్లికి వచ్చిన వారు నా డబ్బు చూసో.. నా హోదా చూసో రాలేదు. ప్రేమతో వచ్చారు. శ్రీనన్నను తమ కుటుంబ సభ్యుడిగా భావించి దీవించడానికి వచ్చారు. కళ్యాణం చేసినా ఓర్వలేని వారిని ఇక్కడే చూస్తున్నాను. నాకు రాజ్యసభ ఇవ్వకపోవడానికి ఇదే కారణమట.

### సభ్యత్వం లేదంటూనే సస్పెండ్ ఎలా చేశారు

బీఆర్ఎస్‌లో నాకు సభ్యత్వం కూడా లేదన్నారు. సభ్యత్వం కూడా లేని నన్ను ఈ వేళ సస్పెండ్ ఎలా చేశారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అంటున్నారు కదా.. ఆ పార్టీకి నియమనిబంధనలు ఉండవా? జనవరి 1 నుండి జనంలో తిరుగుతూ నాకు జరిగిన అన్యాయాన్ని నన్ను అభిమానించే వారితో పంచుకుంటున్నాను. ఏ నాడైనా పిలిచి మాట్లాడారా? షోకాజ్ నోటీస్ అయినా ఇచ్చారా? మీ పార్టీలో ప్రజాస్వామ్యం ఇలా ఉంటుందా? నన్ను పార్టీ నుండి బహిష్కరించినందుకు కృతజ్ఞతలు. ఇప్పుడు రావణాసురుడి కబంధ హస్తాల నుండి బయటపడి రాముడి చెంతకు చేరినంత ఆనందంగా ఉంది.

### అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వను

అవమానాలకూ ఒక హద్దు ఉంటుంది. ఎక్కడ పోగొట్టుకున్నానో అక్కడే వెతుక్కుంటా.. 2014, 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ ఒక్క సీటు గెలిచింది. 2023 ఎన్నికల్లో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా అసెంబ్లీ గేటు తాకడు. తాకనివ్వను. ప్రజా కోర్టులో మీరు కొట్టుకుపోవడం ఖాయం. ముందుగా ఏ ఎన్నికలు వస్తే ఆ ఎన్నికల్లో పోటీ చేస్తా. ఏ పార్టీ అన్నది త్వరలో ప్రకటిస్తాం.

# చెరువుల హద్దుల్లోని పట్టాభూములకూ హక్కులు

(మొదటి పేజీ తరువాయి..)

అక్కడ "30మీటర్ల" బఫర్ జోన్, ఈ లోపల మాత్రమే ఐతే "9 మీటర్లు"..,ఇలా ఖరారు చేసి పెట్టారు. ఆ నిర్దేశిత జోన్ దాటితే పట్టా భూములను ఏతరహా అవసరాలకైనా సదరు యజమానులు వాడుకోవచ్చా ? అంటే మళ్ళీ ఈ విషయంలో రకరకాల వాదనలు, ధర్మసందేహాలూ ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుత ఈ కోర్టులోని అంశంలో పట్టాభూములకున్న హక్కులేమిటి ? ఇందులో ఇరిగేషన్ వారి అధికారిక పరిమితులెంత ? అనే అంశాలు ఇప్పుడు అశ్వారావుపేటలో ప్రశ్నార్థకంగా మారాయి. కొందరు పట్టాదారులు తమ హక్కులను పరిరక్షించుకునేందుకు న్యాయపోరాటానికి సిద్ధపడుతున్న క్రమంలో, ఈ అంశం పట్టణంలో హాట్ టాపిక్‌గా ఉన్నది. అసలు ఈ సందిగ్ధంలో కోర్టులు ఏం చెప్పాయి ఇంతకుముందు అనేది ఒక్కసారి పూర్వపు సైటేషన్ ఒక్కదాన్ని పరిశీలిద్దాం. ఎందుకంటే ఇది ప్రతీచోటా చాలామందికి ఎదురవుతున్న సమస్య.

### పట్టా భూములను వాడుకోవాల్సి వస్తే పరిహారం ఇచ్చితీరాలి : గౌరవ హైకోర్టు

నీటిపారుదల విభాగపు పరిధిలోని చెరువుల నిర్వహణకోసం.,అదనంగా ఎవరివైనా పట్టాభూములను వాడుకోవాల్సి వస్తే, తద్వారా నష్టపోతున్న పట్టాదారులకు నష్టపరిహారం ఇచ్చితీరాలని హైకోర్టు స్పష్టం చేసింది. టివి.ఆచార్యులు ఇతరులు వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్-10.11.2003 (ఈక్వెలెంట్ సైటేషన్స్ : 2004(2) ఎఎల్డి 128, 2004(4) ఎఎల్డి 481-ద్వారా గౌరవ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి బెంచ్ ఇచ్చిన తీర్పు ఒకరకంగా ఇరిగేషన్ నిబంధనలతో పాటు తద్వారా ప్రభావితమయ్యే బాధితులకు కూడా సమ న్యాయం అందించినట్లయింది. ఈ కేసు సారాన్ని స్థూలంగా చెప్పాలంటే హైదరాబాద్ పెద్దచెర్వుకి ఆనుకుని పట్టాభూముల విషయంలో ఇరిగేషన్ వారు "ఎఫ్‌టిఎల్ సరిహద్దుని గుర్తించే క్రమంలో తమ భూహక్కులకు భంగం కలిగిస్తున్నారని" యజమానులైన టివి.ఆచార్యులు తదితరులు 2003లో అప్పటి ఏపి హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. వీరివాదనల్లోని ఒక ప్రధాన అంశాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఉదహరించాలి. " అది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయి ఉండి.,ఈ రిజర్వాయర్‌కి పైనుంచి ఫీడర్ ఛానల్ లేదా ఇంకేదైనా అధికారిక ఇన్‌ఫ్లో ఉన్నప్పుడు మాత్రమే" సరిహద్దులోని పట్టాభూముల విషయంలో ఇరిగేషన్ వారికి., సందేహాలు లేవనెత్తే అవకాశముంటుందని, కానీ పెద్దచెర్వు ఈ తరహాది కాదని పిటిషనర్లు వాదించారు. అంతే కాకుండా ఇవి తమకు పక్కా ప్రైవేటు పట్టాభూములని సమస్త ఆధారాలను కోర్టు ముందుంచారు. దీన్ని సహజంగానే ఇరిగేషన్ వారు కౌంటర్ చేశారు. చెరువు ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని ఆక్రమించారని, ఇక్కడ భవన నిర్మాణాల వల్ల మానవ వ్యర్థాలతో పాటు పారిశ్రామిక వ్యర్థాలు సాగునీటిలో కలిసి కలుషితమవుతాయని, ఇలా వారు వాదించారు. వారికి అనుకూలంగా మరికొందరు ఇన్‌ప్లీడ్ అయ్యారు కూడా. ఐతే చివరికి తీర్పు ఏవిధంగా వచ్చిందో చూద్దాం.

### నాలుగు ప్రధాన అంశాలతో కూడిన తీర్పు :

ఈ కేసులో న్యాయమూర్తి నాల్గు ప్రధాన అంశాలమీద డైరెక్షన్ ఇచ్చారు. 1). ఏదైతే ఇరిగేషన్ వారు తమ ఎఫ్‌టిఎల్ కి సంబంధించి మ్యాపులు స్కెచ్‌లు చూపిస్తున్నారో.,,వాటిని వాస్తవ పరిస్థితులతో సరిచూసుకుని సరిదిద్దుకునే అవకాశం పిటిషనర్‌కి ఉన్నది. ఏపి సర్వేఅండ్‌బౌండ్రీ ఎక్ట్ ని వినియోగించుకుని పరిష్కారం పొందవచ్చు. 2). నిజంగా ఈ పట్టాభూములు ఎఫ్‌టిఎల్ లోనే ఉన్నాయా ? లేక ఆ పరిధి బయటే ఉన్నాయా ?అనే విషయాన్ని పట్టాదారులు-ఇరిగేషన్‌వారు కలిసి సర్వేద్వారా నిర్ధారించుకోవాలి. ఒకవేళ పట్టా భూములు ఎఫ్‌టిఎల్ పరిధిలోకి రాకుంటే కనుక.,వాటిని ఇరిగేషన్ అవసరాలకు ఖచ్చితంగా వాడుకోవాలనుకుంటే విధిగా ఆ ప్రాంతానికి "నష్టపరిహారం" ఇచ్చితీరాలి. 3). ఒకవేళ నిజంగా ఈ పట్టాభూములు "ఎఫ్‌టిఎల్" లోనే గుర్తింపబడితే.,మరి వీరి సహజ న్యాయసూత్రాలు కూడా ప్రధానం కనుక, ఒక దరఖాస్తు ద్వారా పిటిషనర్లు జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తూ, సమస్త రెవెన్యూ రికార్డులనూ ఛరోగా పరిశీలించుకునే స్వేచ్ఛని ఇదే పిటిషనర్లకు ఇవ్వడం జరిగింది. 4). ఈ ప్రక్రియ పెండింగ్‌లో ఉన్న సమయంలో " ఇరిగేషన్ అధికారులేమో" వారి న్యాయమైన "వితిండ ఎఫ్‌టిఎల్" వారి చెరువుని పునరుద్ధరించుకోవచ్చని, " పిటిషనర్లు " వారి పట్టాభూముల పరిరక్షణకు నిలబడి ఉండవచ్చని.,,ఇలా ఈ తీర్పు ఉభయకుశలోపరి గా ఉండటం గమనార్హం. అందువల్ల దీన్నిబట్టి ఒక విషయాన్ని మాత్రం "ఔటాఫ్ కంటెక్స్" అన్వయించుకోవచ్చు. అదేమంటే ఇరిగేషన్ స్ట్రక్చర్స్‌కి ఇంతకుముందు భూసేకరణ చేయకపోతే., అవి అనధికారికమే. ఎక్కడా రికార్డుల్లో వాటికి గుర్తింపు ఉండదు. అంత మాత్రాన పట్టాభూముల యజమానులు, వాటిని తాము సామూహిక ఇరిగేషన్ అవసరాలకు ఇవ్వమంటే కుదరదని, కాకపోతే వాటికి ప్రభుత్వం కొత్తగా నష్టపరిహారం చెల్లించాలనేది దీన్లో కొసమెరుపు.



# ఆదివాసీల అరణ్య రోధన

**చర్ల ప్రభాతవార్త:**

ఆదివాసీ గూడెల్లో అలజడి నెలకొంది. వరుస డ్రోన్ హెలికాప్టర్ దాడులతో ఆందోళన చెందుతున్నారు. ఆదివాసీ సాంప్రదాయ వృత్తిలో భాగంగా ఇప్పపువ్వు వేరుకునేందుకు తెల్లవారు జామునే అడవిలోకి వెళ్లిన క్రమంలో మావోయిస్టులే అనుకొని వారిని లక్ష్యంగా చేసుకొని ఈనెల 7వ తారీకున ఉదయం డ్రోన్ హెలికాప్టర్లతో బాంబుల వర్షం కురిపించారని ఆదివాసీ గిరిజనులు ఆరోపించారు. ఈ ఘటనపై ఇప్పటికే మావోయిస్టు దక్షణ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత పేరున లేఖ విడుదలైన విషయం విధితమే. బీజాపూర్ జిల్లా పరిధిలోని కవ్వురుగట్ట, మీనగడ్డ, దబ్బగట్ట, బట్టిగూడ గ్రామాలపూ ఈ దాడులు జరిగాయని అన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను బాహ్య ప్రపంచానికి వెల్లడించాలని ఉద్దేశంతో దండకారణ్యంలోని ఆదివారం పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మీడియాను ఆహ్వానించారు. సభలో ఆదివాసీ గ్రామాలపై జరుగుతున్న డ్రోన్ హెలికాప్టర్ దాడులను నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాను వ్యతిరేఖించాలని, అమిత్ షా, నరేంద్ర మోడీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ పెద్దలు ప్రసంగించారు. డ్రోన్ దాడులతో పల్లెల్లో జీవించాలంటేనే భయంగా ఉందని ఎండకాలం కావడంతో ఇప్పపువ్వు కోసం అడవిలోకి వెళ్లాలంటే ఆందోళన నెలకొందని ఎటునుండి ఏం ప్రమాదం పొంచి ఉందో అని అన్నారు. ఆదివాసీ పల్లెల్లో జరుగుతున్న ఈ దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు జరిపిన ఈ దాడిలో ఓ అమాయకక ఆదివాసీ గాయపడ్డాడని, దేవుని దయ వల్ల ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. సమావేశం జరుగుతున్నంతసేపు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం డ్రోన్ హెలికాప్టర్‌ల ద్వారా బాంబుల శకలాలను మీడియాకు గ్రామస్తులకు చూపించారు.

# అవకాశవాదివి నీకు పొంగులేటిని విమర్శించే స్థాయి ఉందా

### -నేడు నీవనుభవిస్తున్న పదవి శ్రీనన్న దయతో వచ్చిందే-జెండా ఎజెండా భవిష్యత్‌కాలం నిర్ణయిస్తుంది

### -'లింగాల'పై పొంగులేటి వర్గం ఘాటువిమర్శలు



*మధిర,ఏప్రిల్10ప్రభాతవార్త*

అవకాశవాదివి వెన్నుపోటుదారుడవైన లింగాలకమల్‌రాజ్‌ది తమ నాయకుడు పొంగులేటిని విమర్శించే స్థాయి కాదని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని పొంగులేటి వర్గం సీనియర్ నాయకులు డా.కోటరాంబాబు ఘాటువిమర్శలు చేసారు. సోమవారం వారు మధిరలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పొంగులేటి ధనరాజకీయాలు చేస్తున్నారని అంటున్నాడని, పొంగులేటితో ఈయన వెళ్ళినప్పుడు దానికోసమే వెళ్ళాడా అని, అలావెళ్ళితే ఎంత దండుకున్నావని ప్రశ్నించారు. మానాయకుడి దయాదాక్షిణ్యాలతో ఇప్పుడు అనుభవిస్తున్న పదవి పోయిన తరువాత వెనక్కి తిరిగి చూస్తే నీవెనక ఎంతమంది ఉండారో తెలుసుకోవాలని, ఇప్పుడు నీవు అనుభవిస్తున్న ప్రతీది మానాయకుని బిక్షేనేది మధిర ప్రజలకు తెలుసునని హితవుపలికారు. కెసిఆర్‌ను విమర్శిస్తే పొంగులేటి పెద్దనాయకుడు అవుతాడా అంటున్న లింగాల తమ నాయకున్ని విమర్శిస్తే నాయకుడు అవుతానని అనుకుంటు భ్రమపడుతున్నాడని, తమనాయకుని గురించి అనవసర మాటలు మాని మౌనంగా ఉంటే మంచిదని, లేకుంటే ప్రజలు నీమీద తిరగబడి తరమికొడతారని అని అన్నారు. జెండా ఎజెండా లేకుండా ఆత్మీయసమ్మేళనాలు చేస్తున్నాడని చెపుతున్న బిఆర్ఎస్ నాయకులు పొంగులేటి సమ్మేళనాలకు ఎలా జరుగుతున్నాయి, మీరు చేసే ఆత్మీయసమ్మేళనాల పరిస్థితేంటో ప్రజలు గమనిస్తున్నారన్నారు. పొంగులేటి జెండా, ఎజెండా ఏమిటో త్వరలోనే వెల్లడవుతుందని, రాష్ట్రంలో కెసిఆర్ పతనం ఖమ్మం జిల్లానుండే ప్రారంభంకానున్నదని, రాబోయే రోజుల్లో కెసిఆర్‌ను గద్దెదింపడమే పొంగులేటి లక్ష్యంగా ఎజెండా అమలుచేయనున్నారన్నారు. ఈసమావేశంలో డిసిసిబి డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, రాపల్లి సర్పంచ్ మందడపుతిరుమలరావు ,శీలం వెంకట్రామిరెడ్డి, వట్టికూటి సైదులుగౌడ్, వేమిరెడ్డిలక్ష్మారెడ్డి,యర్రగుంట రమేష్ తదితరులున్నారు.

# ఉత్తమ సర్పంచ్ అయిలూరి లక్ష్మీకు సన్మానం

*తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపికైన కుర్నవల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అయిలూరి లక్ష్మిను, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్‌ను కుర్నవల్లిలో 15 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఎఎన్ఎం ఆర్.సునీతను సోమవారం సొసైటి చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి సన్మానించారు. ఉత్తమ పంచాయితీ ఎంపిక ద్వారా కుర్నవల్లి ప్రతిష్ఠ పెరిగిందని, భవిష్యత్తులో పంచాయితీ మరింత అభివృద్ధి చెందేలా అవార్డు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం సునీతను కూడా



సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, కార్యదర్శి వెంకటేష్, వార్డు



మెంబర్లు సావిత్రి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సోమవారం విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తొమ్మిదోమైలుతండా పంచాయతీలోని సాయన్నపేట గ్రామానికి రూ.70 లక్షల అంచనాతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోడు రోడ్డులోని తుమ్మలచెలక స్టేజీ నుంచి తుమ్మలచెలక గ్రామానికి రూ.1.70 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చింతోనిచెలక ఆర్అండ్‌బి రోడ్డు నుంచి పెద్దతండా గ్రామం వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, శంభునిగూడెం టి డ్యూ రోడ్డు నుంచి రాజుతండా మీదుగా గోప్యాతండా వరకు రూ.1.60 కోట్లతో నిర్మించి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చింతోనిచెలక గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరిప్రియ ప్రారంభించారు. అనంతరం



సంపత్‌నగర్ గ్రామం, చింతోనిచెలక గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలపై పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి 15కుటుంబాలు చేరిక

*ఎర్రుపాలెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామం నుండి 20కుటుంబాలు 50మంది కార్యకర్తలు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు మధిర మాజీ మార్కెట్ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వడ్లకుంట గోపాలరావు నాయకత్వంలో మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలి, మండల యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు, మండల కమిటీ సభ్యులు



దేవరకొండ రవి, బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు పులి శిరీష, గుర్రాల పుల్లారెడ్డి, ఎర్రుపాలెం టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నం రాము, టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్, మండల కార్యనిర్వహణ కార్యదర్శి గొల్లపూడి యాకోబ్, పల్లెకంటి సుబ్బయ్య, మారుబత్తుల వెంకన్న, మల్లవరపు బాలాజీ, పులి నాగయ్య, బుడిగెల్లి ప్రకాష్, తొటపల్లి బాలరాజు, పరిటాల అప్పారావు, సరోజిని, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పట్టణానికి చెందిన నిరుపేద కార్మికుడు ఆవుల వెంకటేశ్వర్లు కుటుంబానికి స్థానిక దుర్గా స్వీట్స్ యాజమని బిర్రు సుధాకర్, సరిత దంపతులు బియ్యం, దుప్పట్లు, దస్తులు నిత్యావసర వస్తువులు వితరణగా అందించారు. ఈ నిరుపేద బాల్య మిత్రునికి కొర్రాజులగుట్ట స్కూల్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఎస్.వీ.రమణ, రామ్మోహన్ నాయుడు, పుల్లయ్య తదితరులు రూ.10వేల నగదు ఆర్థిక సాయంగా అందించారు. సాకేత్, కార్తికేయ, వెంకటేష్, ఆర్ఫన్, ప్రియాంక పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వెంకటసాయినగర్‌లో చోరి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 10*

సింగరేణి మండలం కారేపల్లిలోగల వెంకట సాయినగర్‌లో ఇంటి తాళం పగులగొట్టి బంగారం, డిజిటల్ వాచీ చోరీకి గురైన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వెంకటసాయినగర్‌లో నివసిస్తున్న రైల్వే ఉద్యోగి వంకా శాంతకుమార్ తన కుటుంబంతో శనివారం డోర్నకల్ వెళ్లాడు. సోమవారం ఇంటికి తిరిగి వచ్చి చూడగా బీరువా తెరచి ఉండటంతో వస్తువులను పరిశీలించగా బంగారు గాజులు, చైన్, ఉంగరాలు చోరీకి గురైనట్లు గమనించారు. సమాచారాన్ని పోలీసులకు అందించగా సింగరేణి సిఐ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి రామారావు, క్లూస్ టీం సిసిఎస్ సిబ్బంది పరిశీలించారు. ఆరు తులాల బంగారం చోరికి గురైందని బాదితులు చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## నిజాయితీని చాటిన మధిర కండక్టర్

*మధిర,ఏప్రిల్10ప్రభాతవార్త*



బస్‌లో ప్రయాణించిన ప్రయాణీకుడు పర్సు ను మరిచిపోవడాన్ని గుర్తించి అతని అధికారుల సమక్ష్యంలో అందచేసి నిజాయితీని చాటుకున్నాడు మధిర డిపో కండక్టర్ కె.వేణు. మధిర డిపోనుండి విజయవాడకు వెళ్తున్న బస్సులో ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడుకు చెందిన వ్యక్తి ఎర్రుపాలెంలో ఎక్కాడు. ప్రయాణంలో ఇతని జేబులోనుండి పర్సు జారిపడిపోయింది. ఈపర్సును దానిలో రూ.16వేలనగదు ఉన్నట్లు గుర్తించిన కండక్టర్ విజయవాడ బస్టాండ్‌లో అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ప్రయాణీకునికి సమాచారం అందించి, సదరు ప్రయాణీకునికి పర్సు ను అందించారు. కండక్టర్ నిజాయితీగా చేసిన ఈపనిని విజయవాడ ఆర్టీసి అధికారులు, మధిర డిఎం దేవదానం,సిబ్బంది అభినందించారు.

## మిల్లర్‌లో పడి యువతికి తీవ్ర గాయాలు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*



మిల్లర్‌లో పడి యువతి తలకు తీవ్ర గాయాలు అయిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని గాండ్లగూడెం తండాకు చెందిన వివి రామరత్ ప్రవళిక మల్లాయిగూడెం గ్రామంలో శనగలాడే ట్రాక్టర్ మిల్లర్ వద్ద పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు అందులో పడటంతో యువతి తలకు తీవ్రగాయమైంది. వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా వేరుశనగ ఎక్కువగా పండిస్తున్న క్రమంలో మిల్లర్‌లు ఉపయోగించే టప్పుడు ఇటువంటి ఘటనలు గతంలో కూడా జరిగాయి. కావున మిల్లర్ యజమానులు తగిగ జాగ్రత్తలు తీసుకొని ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి

*కామేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులను మంజూరు చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి రాకేష్ సోమవారం డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పీవైఎల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు 12రకాల నిత్యావసర సరుకులతో పాటు సన్నబియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు,కృష్ణ పాల్గొన్నారు.




## ఏజెన్సీలో మదర్‌థెరిస్సా ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఏజెన్సీలో మదర్‌థెరిస్సా ట్రస్ట్ సేవలు అభినందనీయమమని పట్టణ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. సోమవారం చర్లకు చెందిన తాటి సమ్మక్క అనే మహిళకు అత్యవసర పరిస్థితులలో ప్రసవం కోసం స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ కావడంతో మహిళ వైద్యం కోసం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మదర్‌థెరిస్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సై మధుప్రసాద్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ .. ఏజెన్సీలో మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని, అభినందనీయమని అన్నారు. మహిళ వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించినందుకు ట్రస్ట్ సభ్యులను అబినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న వారికి మన వంతు సహాయం అందిద్దామని, ఎప్పుడు అడిగినా కూడా మా ట్రస్ట్ సభ్యులు మేమున్నామంటూ ముందుకు వచ్చి సహాయ సహాకారాలు అందిస్తూ నా వెన్నంటే ఉంటూ నన్ను నడుస్తున్న సభ్యులందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సంపత్, నాగరాజు, సాయి, చైతన్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే ఉచిత నేత్ర వైద్యశిభిరంను సద్వినియోగం చేసుకొండి -ఏపీఆర్‌పీఏ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 12వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు భద్రాచలంలో పాత ఎల్ఐసీ భవనం ఎదురుగా గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఏపీఆర్‌పీఏ) భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, కోల్‌మైన్ పెన్షనర్స్, హెల్త్‌కార్డ్ కలిగిన వారందరూ ఈ పరీక్షలకు అర్హులని తెలియజేశారు. పరీక్షలు అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకుని వెళ్ళి ఆపరేషన్ చేసి తిరిగి కార్యాలయం వద్ద దింపుతారని, వీరికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారని, ఈ కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్త్‌కార్డులు తీసుకురావాలని అన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, నాళం సత్యనారాయణ, సుబ్బయ్యచౌదరి, శివప్రసాద్, కిషన్‌రావు, బదరీనాథ్, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, కన్నయ్యలాల్, తదితరులు ఉన్నారు.

# వెల్డన్‌గా వెల్‌నెస్ సెంటర్‌లు

**-ఆరోగ్య ఉపకేంద్రాల స్థానంలో వెల్‌నెట్ సెంటర్‌ల ఏర్పాట్లు**

**-గ్రామస్థాయిలో అందుబాటులోకి వచ్చిన వైద్యం**

**-పల్లె దవాఖానాలుగా ముస్తాబైన హెల్త్‌సబ్‌సెంటర్లు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వైద్యం తెచ్చేందుకు సబ్ సెంటర్ స్థానంలో పల్లె దవాఖానా (వెల్ నెట్ సెంటర్లు) రూపుదిద్దుకున్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో సబ్ సెంటర్‌ల స్థానంలో పల్లె దవాఖానాలు ఇటీవల ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు సులభతరం చేసేందుకు ఈ వెల్ నెట్ సెంటర్‌లు పనిచేస్తాయి. దుమ్ముగూడెం మండలంలోని ఆరు వెల్ నెట్ సెంటర్‌లను ప్రభుత్వాలు మంజూరు చేయగా దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలో ఆర్లగూడెం, లచ్చిగూడెం, మారాయిగూడెం, మంగవాయిబాడువా సబ్ సెంటర్‌లను పల్లె దవాఖానాలుగా రూపుదిద్దుకున్నాయి. అలాగే పర్ణశాల పీహెచ్‌సీలోని చిన్ననల్లబెల్లి గౌరవరం సబ్ సెంటర్‌లలో ఈ పల్లె దవాఖానాలు పనిచేస్తున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో ఈ పల్లె దవాఖానాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండి వైద్యసేవలు అందించనున్నాయి. పల్లె దవాఖానాల్లో నర్సింగ్ ట్రైనింగ్ పొందిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌ను ప్రభుత్వం నియమించింది. అలాగే ఆ పల్లె దవాఖానా పరిధిలోని మొదటి ఏఎన్ఎం, రెండవ ఏఎన్ఎం, పలువురు ఆషా వర్కర్లు దవాఖానాలో వైద్యఆరోగ్య సిబ్బందిగా పనిచేస్తుంటారు.

**-పల్లె దవాఖానాల్లో ప్రజలకు వైద్య సేవలు**

పీహెచ్‌సీ మాదిరిగానే ఈ పల్లె దవాఖానాల్లో ఆ ప్రాంత ప్రజలకు ఓపీ సేవలు అందించనున్నారు. ప్రాథమిక చికిత్సలు, బీపీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా ఈ పల్లె దవాఖానాలు (వెల్‌నెట్ సెంటర్లు) పనిచేయనున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని ఆరు సబ్ సెంటర్లు ఇటీవల పల్లె దవాఖానాలుగా రూపుదిద్దుకున్నాయి. ఆయుష్మాన్ భారత్‌లో బాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ వెల్‌నెట్ సెంటర్‌లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు సులభతరం చేసేందుకు వెల్‌నెట్ సెంటర్లుగా రూపుదిద్దారు.

**-ఏజెన్సీ ప్రజలు వెల్‌నెట్ సెంటర్లను సద్వినియోగం చేసుకొండి**

దుమ్ముగూడెం మండలంలోని నూతనంగా రూపుదిద్దుకున్న పల్లె దవాఖానా (వెల్‌నెట్ సెంటర్‌లను) ఆయా ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డా.బాలాజీనాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె దవాఖానాలను నిర్మించాయని ఈ పల్లె దవాఖానాల్లో నిర్వహించే ఓపీ సేవలను ఆ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అనారోగ్య బాధితుడికి చేయూత నిచ్చిన చేయూత ట్రస్ట్



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నస్కూరి ముత్తయ్య అనే వ్యక్తికి సోమవారం బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు రూ.5వేలు అందించి, మానవత్వం చాటుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతుండగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు తెలపడంతో నిరుపేద కుటుంబం కావడంతో పలువురు వద్ద అప్పు చేసి కటుంబ సభ్యులు ఆపరేషన్ చేయించారు. తిరిగి మళ్లీ చెకప్ కోసం ఆసుపత్రికి వెళ్లాల్సి ఉండగా చేతిలో చిల్లిగవ్వలేక ఆప్పన హస్తం కోసం ఎదురుచూస్తున్న తరుణంలెఓవ చేయూత ట్రస్టును సంప్రదించడంతో వెంటనే ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ట్రస్ట్ సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, కైపు నాగిరెడ్డి, పుట్టి రాజేష్, శనగా మల్లేశ్వరరావు, వేముల సురేష్, సాయిబాబు, గంట మస్తాన్‌బాబు, బిజ్జం వెంకటరామిరెడ్డి, కామిరెడ్డి వెంకట్రెడ్డి, సోంపల్లి గ్రామ యూత్ నస్కూరి క్రాంతి, బోరెం సంపత్‌కుమార్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి బీఆర్ఎస్ పార్టీ సంకెళ్ళు తెంచినందుకు ధన్యవాదాలు

**-బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన మండల కమిటీలోని పలువురు నాయకులు**

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో పొంగుటేటి, డా.తెల్లం అనుచర వర్గం మండల బాధ్యులు రత్నం రమాకాంత్ అధ్యక్షతన సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీని నుండి సస్పెండ్ చేయడం, ఆయనను బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేయడమేనని, అందుకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. భద్రాచలం నియోజకవర్గ ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో పెట్టిన కేసిఆర్‌ను ప్రజలు హర్షించరని, అలాగే భద్రాచలం రాముల వారిని కన్నెత్తి కూడా చూడడానికి కూడా ఇష్టం లేని కేసిఆర్ మాకెందుకు అని వాపోతున్నారని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ తెల్లం వెంకట్రావులతోనే భద్రాద్రి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్‌ని కనీసం స్థానికుడికి ఇవ్వలేక వేరే నియోజకవర్గం నుండి తీసుకువచ్చి నియోజకవర్గ ఇంచార్జ్‌గా వేసుకున్నారని, భద్రాచలంలోని స్థానిక గిరిజనులకు అర్హత లేదా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి భద్రాచలం మండల ఉపాధ్యక్షులు రమాకాంత్, ఎండీ నవాబ్, జాయింట్ సెక్రటరి బొంబోతుల రాజీవ్, సంయుక్త కార్యదర్శి రత్నం రజనీకాంత్, కార్మిక విభాగ అధ్యక్షులు చక్కా సుధాకర్, కార్యదర్శి సీ.హెచ్.శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షులు గాడి విజయ్‌కుమార్, కార్యదర్శి ఆకుల వెంకట్, కోశాధికారి మాచినేని భానుప్రకాష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డీ.గాఫర్, మహిళా అధ్యక్షురాలు జాస్తి గంగాభారతి, జాయింట్ సెక్రటరి లక్ష్మీకాంతం, మాజీ ఎంపీటీసీ కుర్స జ్యోతి, మాజీ ఎంపీపీ శాంతమ్మలు క్రియా శీలక సభ్యత్వానికి రాజీనామాలు చేశారు. ఆకుల రామకృష్ణ, గాడి అజయ్, శివ, లక్ష్మీ, శారద, వెంకటేశ్వరరావు, నిఖిల్, మహ్మద్, సూరయ్య, రాంబాబు, సతీష్, ప్రవీణ్, రమేష్, సత్యనారాయణ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం అవార్డులు తప్ప నిధులివ్వడం లేదు

- బిఆర్ఎస్‌కు నాయకుడు కెసిఆరే...నిధులన్ని ప్రభుత్వానివే- కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా పార్టీకోసం పనిచేయాలి -నామా
- 8ఏళ్ళు లబ్దిపొంది సిఎంను విమర్శించడం సిగ్గుచేటు -నల్లమల- గెలిపించిన ప్రజల సమస్యలు పట్టని వాడు రాష్ట్రాన్ని ఏలుతాడట



మధిర,ఏప్రిల్10ప్రభాతవార్త

రైతులకు అందించే విద్యుత్‌కు మీటర్లను ఏర్పాటుచేయాలన్న కేంద్రనిర్ణయాన్ని వ్యతిరేకించినందుకు రాష్ట్రానికి రావాల్సిన వేలకోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం లేదని, రాష్ట్రంలో పల్లెల్లో ప్రగతిని సర్వేచేసి అవార్డులు ఇస్తుందే తప్ప పైసా ఇవ్వడం లేదని బిఆర్ఎస్ లోక్‌సభపక్షనాయకుడు ఎంపి నామానాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మధిరరూరల్‌మండల బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయసమ్మేళనం మాటూరుపేటలో మండల అధ్యక్షుడు రావూరిశ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి నామాతో పాటు సీడ్స్ కా. ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, డిసిసిబి ఛైర్మన్ కూరాకులనాగభూషణం, రైతుబంధు జిల్లాకన్వీనర్ నల్లమలవెంకటేశ్వరరావు, పార్టీఫౌండర్‌సభ్యుడు బొమ్మెరరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నామా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెలంగాణపట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. రెండురోజుల క్రితం రాష్ట్రానికి వచ్చిన ప్రధాని రూ.11300 కోట్లతో అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసారన్నారని, జాతీయరహదారుల కింద జిల్లాలో ఖమ్మం-దేవరపల్లి మధ్య 105కి.మీ రహదారి నిర్మాణాన్ని ప్రయివేటువ్యక్తులకు ఇచ్చిందని, దీనిలో కేంద్రం ఇచ్చిన నిధులేమి లేవన్నారు. రోడ్డెక్కితే టోల్‌ట్యాక్స్‌తో జేబులుచిల్లుపడనున్నాయని నామా పేర్కొన్నారు. తొమ్మిదేళ్ళ సిఎం కెసిఆర్ పాలనలో గతపాలకుల కంటే అన్నిరంగాల్లో అభివృద్ధి జరిగిందనేది ప్రజలకు తెలుసని, కాని దానిని మనం ప్రజల్లోకి తీసుకువెళ్ళకపోవడం వలన తీవ్రనష్టం జరుగుతున్నదన్నారు. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, సొసైటీడైరెక్టర్లు ఇలా అందరూ బిఆర్ఎస్‌కు చెందినవారైనా ఎమ్మెల్యే ఎన్నికల్లో మనం వెనుకబడిపోవడానికి కారణం సమన్వయలోపమేనన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిసంక్షేమపథకాలు ప్రభుత్వం ద్వారానే సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకే విడుదలౌతున్నాయన్నారు. తామంతా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల శ్రమతోనే ప్రస్తుతం ఉన్న పదవులలో ఉన్నామని, అలాగని పదవులు లేనివారిని తక్కువ చేసి చూడాల్సిన అవసరం లేదన్నారు. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకుని మన నాయకుడు కెసిఆర్ మనగుర్తు కారు అనేది గుర్తుంచుకుని గ్రామస్థాయిలో ఐక్యంగా ప్రభుత్వంద్వారా జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని, ప్రయోజనాలను రాజకీయాలకు అతీతంగా ప్రతీఇంటికి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్త, నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలో చేరిన నాటినుండి ప్రయోజనాలు,లబ్ధిపొంది సిఎం కెసిఆర్,కెటిఆర్ జపం చేసిన పొంగులేటి కొంతకాలంగా వారిపై దుమ్మెత్తిపోయడం సిగ్గుచేటని రైతుబంధుకన్వీనర్ నల్లమల అన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తను విమర్శించినా,పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసినా పార్టీకి తీవ్రనష్టం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ఇంఛార్జ్,జడ్పీఛైర్మన్ లింగాల మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు హాత్‌సేహాత్‌జోడో అంటూ పాదయాత్రలు చేస్తూ ప్రభుత్వంపై రైతులకు నష్టం చేస్తున్నదంటూ విమర్శలు చేస్తున్నారని వారికి సిగ్గుండాలన్నారు. మధిర నియోజకవర్గంలో అధికారపార్టీ ఎమ్మెల్యే లేకున్నా అన్ని ప్రాంతాల్లాగే అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ సిఎం ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల సమస్యలను, అభివృద్ధిని పట్టించుకోకుండా రాష్ట్రాన్ని ఉద్దరిస్తానని పాదయాత్రలు చేస్తున్నాడని ఇలాంటి వ్యక్తి మనకు అవసరమా అనేది ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలుగ్రామాల సర్పంచ్‌లు ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు మరిన్ని నిధులను విడుదలచేసి అంతర్గతరహదారులు,డొంకరోడ్లను పూర్తిచేయాలని కోరారు.

**'పొంగులేటి'పై అధిష్టాననిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం- లింగాల :**

మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డిపై పార్టీ అధిష్టానం,సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జడ్పీఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. డిసిసిబిఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సీడ్స్ కా. ఛైర్మన్ కొండబాల, సీనియర్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తితో కలిసి ఆయన మాట్లాడుతూ పొంగులేటి ధనరాజకీయాలు కెసిఆర్ పాలనలో,జిల్లాలో సాగవన్నారు. డిసెంబర్31కు ముందు వరకు సిఎం ఆమలుచేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శం అని చెప్పిన పొంగులేటి ఆతరువాత జెండా ఎజెండా లేకుండా ఆత్మీయసమ్మేళనాలు పెడుతూ సిఎంను విమర్శించినంత మాత్రాన ఆయన పెద్దనాయకుడు కాలేడన్నారు. ఎవరూ ఎన్నిరకాలుగా కుట్రలు కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో జిల్లాలో పదిస్థానాలు బిఆర్ఎస్‌పార్టీ గెలుచుకోనున్నదని దీనిని ఎవరు ఆపలేరని లింగాల పేర్కొన్నారు.

## సిపిఆర్' పై సిబ్బందికి శిక్షణ

మధిర,ఏప్రిల్10ప్రభాతవార్త

గుండెపోటుకు గురైన వారికి తక్షణమే చేయాల్సిన సిపిఆర్‌పై వైద్యఆరోగ్యసిబ్బందికి సోమవారం ప్రత్యేక శిక్షణను తీసుకున్న డా.ఆల్తాఫ్ తో కూడిన శిక్షణపొందిన వైద్యనిపుణులు దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వి ఆధ్వర్యంలో శిక్షణను ఇచ్చారు. ఈశిక్షణను పొందిన క్షేత్రస్థాయి వైద్యసిబ్బంది గ్రామాలలో ఎవరైనా గుండెపోటుకు గురైనట్లు గుర్తిస్తే సిపిఆర్ చేయడంతో పాటు ప్రాథమిక చికిత్స ఏవిధంగా అందించాలో, అనంతరం మెరుగైన వైద్యంకోసం రోగిని తరలించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన, బస్తీదవాఖాన వైద్యసిబ్బంది, హెచ్ఎస్ కొండయ్య, టిబివిభాగం అధికారి సందీప్, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.



# తుదిశ్వాస వరకు నా రాజకీయపయనం తెదేపాతోనే

**-ప్రజాసంక్షేమానికి పునాదివేసింది ఎన్టీఆరే**

**-ఆత్మీయసన్మానంలో డా.వాసిరెడ్డి**

మధిర, ప్రభాతవార్త



వైద్యునిగా ప్రజాసేవలో అడుగుపెట్టిన తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చి ప్రజాక్షేత్రంలో నాయకునిగా సేవలను అందించేందుకు అవకాశం ఇచ్చిన తెలుగుదేశంపార్టీలోనే తన తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేసేందుకు కృషిచేస్తానని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం పేర్కొన్నారు. ఆయనను మధిర నియోజకవర్గ కేంద్రంలో ఆపార్టీకి చెందిన పలువురు నాయకులు, ఇతర వర్గాలకు చెందిన ముఖ్యులు ఘనంగా సన్మానించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ వివిధ స్థాయిలో ఉన్నత పదవులను చేపట్టి పార్టీకి ప్రజలకు సేవలను అందిస్తున్నందుకు ఇటీవలి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీసిఎం నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా సన్మానాన్ని ప్రశంసను అందుకున్న ఆయనను అభినందించే కార్యక్రమంను ఆదివారం పట్టణ అధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. వాసిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తెలుగుప్రజలకు నేనున్నానంటూ రాజకీయపార్టీని ప్రారంభించిన అనతికాలంలోనే అధికారం చేపట్టి అనేక సంస్కరణలకు, ప్రజాసంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలుచేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దేనన్నారు. బడుగు,బలహీనవర్గాలు,మైనార్టీలకు రాజకీయ అవకాశాలను కల్పించి రాచరికపాలనకు స్వస్తి పలికిన పాలన తెదేపాదేనన్నారు. తనలాంటివారికి స్థానం కల్పించి ప్రజాక్షేత్రంలో పనిచేసే అవకాశాలు కల్పించారని అన్నారు. రాజకీయాల్లో అనేక ఒడిదొడుగులు ఎదురౌతాయని, అలాగే అవకాశాలు కూడా ఉంటాయని, కొంతకాలం అధికారం లేనంతమాత్రాన వేరేపార్టీల పంచన చేరి రాజకీయజీవితాన్నిచ్చిన కన్నతల్లిలాంటి పార్టీకి ద్రోహం చేయడం దుర్మార్గంగా ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీకి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పూర్వవైభవం తప్పకుండా వస్తుందని, పార్టీని నమ్ముకున్నవారికి ప్రజల్లో గుర్తింపు ఎప్పటికి దూరంకాదని ఆయన నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు చేకూరిశేఖర్ బాబు, మైనేడిజగన్, రావుట్లసత్యనారాయణ, మైనేడిరవి, వట్టికొండ మోహన్‌రావు,నాగేశ్వరరావు,గడ్డంమల్లిఖార్జునరావు,మేడావెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.




## ఇఫ్తార్‌లో పాల్గొనడం అల్లాప్రసాదించిన వరం: మల్లునందిని



మధిర, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పర్వదినాలలో ఉపవాసదీక్షలను చేయడం ఇఫ్తార్‌లో పాల్గొనడం అల్లా ప్రసాదించిన వరం అని సిఎల్‌పినేత మల్లుభట్టి విక్రమార్క సతీమణి నందిని పేర్కొన్నారు. మధిర పట్టణంలోని జామియా మసీదులో ముస్లింలు ఉపవాసదీక్షను విరమించి అనంతరం జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో నందినితో పాటో మండల కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసదీక్షను అచరిస్తూ అల్లాను ఆరాధించడం గొప్ప వరమన్నారు. భగవంతుని ఆశీస్సులు ఉంటేనే ఉపవాసదీక్షలు చేయడం తద్వారా దేవుని దీవెనలకు పాత్రులు కావడం జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనాధనికుమార్, మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్‌జహంగీర్,నాయకులు నూర్‌మహమ్మద్, బాలరాజు,వంశీ,ఉద్దండయ్య,చిట్టిబాబు,ఆదిమూలం శ్రీనులతో పాటు మసీద్‌కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం



ఎర్రుపాలెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తంరాజు, ఎంపీటీసీ అప్పమ్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు పరీక్షలు 211 మందికి పరీక్షలు జరిపి వారిలో 87మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేసి 6గురిని ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్టోమెట్రిస్ట్ రవిరాజా, పీహెచ్ఎన్ రాణి, సూపర్‌వైజర్లు జె వెంకటేశ్వరరావు, పద్మావతి, ఎఎన్ఎం రాణి, సూపర్‌వైజర్లు జె వెంకటేశ్వరరావు, పద్మావతి, ఎఎన్ఎంలు సరళ, స్నేహ, సెక్రటరీ సువర్ణరాజు, డీఈవో గోపాలకృష్ణ, ఆశా కార్యకర్తలు ఏసుమణి, కమలమ్మ, రజని, కొండమ్మ, సునీత, అంగన్వాడీ టీచర్లు అరుణ, వినోద, రాధ, ఐకేపీ సిబ్బంది దుర్గ, జ్యోతి, శ్రావణి, వార్డు మెంబర్లు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మధిరలో సదరం క్యాంపు


మధిరటౌన్,ఏప్రిల్10ప్రభాతవార్త

మధిర పట్టణంలోని మున్సిపల్‌కార్యాలయంలో మంగళవారం సదరం క్యాంపును నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా.అనిల్‌కుమార్ తెలిపారు. మధిర,ఎర్రుపాలెం,బోనకల్,చింతకాని, మధిరమున్సిపాలిటీల పరిధిలోని వారు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి బదులుగా మధిరలో ఏర్పాటుచేసిన ఈశిబిరానికి రావాలని కోరారు. ఉ.9గం.లనుండి మధ్యాహ్నం2గం.ల వరకు క్యాంపు కొనసాగుతుందని, ముందుగా స్లాట్ బుక్‌చేసుకున్న వారు ఆ రసీదుతో పాటు ఆధార్‌కార్డును,రేషన్‌కార్డు, అంగవైకల్యానికి సంబందించిన ధృవీకరణ పత్రాలను, పాస్‌ఫొటోలను వెంటతీసుకునిరావాలని కోరారు.




# పేద ప్రజల ఆత్మబంధువు సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల ఆరాధ్యుడు, ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్, లక్ష్మీనమదేవిపల్లి, చుంచుపల్లి మండలాలకు చెందిన 31 మంది పేద లబ్దిదారులకు రూ.26.25 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను వనమా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు పేదవారి సంక్షేమమే ధ్యేయంంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో



తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, బీఆర్ఎస్ నాయకులు ఎంపి రజాక్, అచ్చా నరేందర్, పోలెబోయిన వీర్రాజు, కిరణ్, ఉదయ్‌లు పాల్గొన్నారు.

## జేఐహెచ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

చుంచుపల్లి, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త



జమాతే ఇస్లామి హింద్ చుంచుపల్లి మండలం రుద్రంపూర్ శాఖ మహిళా విభాగం పెనగడప ముస్లీం మహిళల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు ఫాతిమా రజాక్ పాల్గొని మాట్లాడారు. ముస్లీంలకు ముఖ్యమైన ఐదు విధులైన ఈమాన్, నమాజ్, జకాత్, రోజా, హజ్‌లలో రోజాను రంజాన్ మాసంలో త్రికరణ శుద్ధితో ఆచరిస్తారని, ఉపవాసాన్ని అరబ్బీలో సామ్ అని, ఉర్దూలో రోజా అని పిలుస్తారన్నారు. ఇస్లాంలో రోజా అంటే ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహార పానీయాలు సేవించకుండా మనోవాంఛలకు దూరంగా ఉండటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వీన్, రమాదేవి, అమీరున్నీసా, ప్రశాంతి, అనీస్ ఫాతిమా, తాహేరా, సలీమా, జాహెద తదితరులు పాల్గొన్నారు.

# కోరం... అసత్య ఆరోపణలు మానుకో

- ఒక్క గజం కబ్జా చేసినా నిరూపించు దేనికైనా సై..
- విలేఖరుల సమావేశంలో హరిసింగ్‌నాయక్

చుంచుపల్లి, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త: నిన్న జరిగిన బూటకపు ఆత్మీయ సమ్మేళన సభలో జిల్లా చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిల అనుచిత వ్యాఖ్యలను, అసత్య ఆరోపణలను మానుకోకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూలనయం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే భర్త హరిసింగ్ నాయక్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని విద్యానగర్ పంచాయతీ శ్రీరామా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1967 లో బదావత్ బోడ్కా 26 ఎకరాల 2 గుంటల భూమిని సర్వే నంబర్ 137/1 నుంచి 137/9 వరకు విద్యానగర్ కాలనీలోని కల్లూరి సంజీవరావు దగ్గర కొన్నాడని పేర్కొన్నారు. 1977లో 9 ఎకరాల 20 గుంటల భూమిమాదేనని, పాలడుగు లక్ష్మణరావు



పాల్వంచ ఐడీటీఏ కోర్టులో కేసు వేయడం జరిగిందని, ఆ కేసులో బోడ్కాకు కేసు అనుకూలంగా వచ్చిందని అన్నారు. మిగిలిన 18 ఎకరాల భూమిపై బదావత్ సీతారాములు భూ పోరాటం చేస్తున్నాడని, రాజకీయ పలుకుబడి లేదు కాబట్టి తనకు అధికార అండదండలు లేవు కాబట్టి 1992 నుంచి దాదాపు 28 సంవత్సరాల నుంచి భూ పోరాటంలో ఎన్నో ఆర్థికంగాను, కేసులు పాలవడం, మానసిక శోభను అనుభవాఇంచి ఇప్పటికీ ఆ భూమిపై తాను పోరాటం చేస్తూనే ఉన్నానని అన్నారు. గొలుసుల మల్లయ్య 17 ఎకరాల 30 గుంటల ఎకరాల భూమిలో ఒక్క గజం కూడా అమ్మలేదని అది అట్టల ఫ్యాక్టరీ దగనగర చెరువు ప్రాంతంలో ఉందని అన్నారు. 18 ఎకరాల భూమిపై ఎటువంటి వారికి అధికారం లేదని, ఇది ముమ్మాటికి బోడ్కా కల్లూరు సంజీవరావు దగ్గర నుంచి కొన్నాడని, వారసత్వంగా ఆ భూమి బదావత్ సీతారాములకు చెందుతుందని, అంతేకానీ ఒక్క గజం భూమి కానీ ఎమ్మెల్యే హరిప్రియ కానీ, బదావత్ సీతారాములు కానీ, తాను కానీ చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చీమల సత్యనారాయణ, అబ్దుల్ నభీ, బదావత్ సీతారాములు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు రజబ్‌ఆలీ వర్ధంతి

సుజాతనగర్, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:




అమరజీవి కామ్రేడ్ రజబ్ ఆలీ 27వ వర్ధంతి కార్యక్రమాన్ని సుజాతనగర్ సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు రజబ్ ఆలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి భూక్యా దస్రు మాట్లాడుతూ... సిద్ధాంతాలకు కట్టుబడి నిబద్ధత కమ్యూనిస్టుగా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రజబ్ ఆలీ అని అన్నారు. సుజాతనగర్ నియోజకవర్గంలో అనేక మార్లు శాసనసభ్యుడిగా గెలిచి ప్రజలకు ఎనలేని సేవలందించారని, పేదవారి గుండెల్లో తిరుగులేని మంచి రాజకీయ నాయకుడిగా సుస్థిర స్థానం ఏర్పర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, కొమారి కృష్ణ, వీర్ల దుర్గాప్రసాద్, భూక్యా కృష్ణ, కసనబోయిన వెంకన్న, లావుడ్యా జంపన్న, భీమా, కత్తి వెంకన్న, కొండపల్లి శివ, హనుమంతు పాల్గొన్నారు.

## ప్రభావిత గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

పాల్వంచ, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త: కేటీపీఎస్ ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేటీపీఎస్ వల్ల శ్వాసకోశ ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేక రకాల వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సేవాలాల్ జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ భద్రు నాయక్, నాగేష్, సురేష్ నాయక్‌లు పాల్గొన్నారు.

# మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- రవాణాకు అడ్డంగా ఉన్నచెరువుకట్టను ధ్వంసం చేసిన మాఫియా
- వార్తా కవరేజ్ చేసిన రిపోర్టర్‌కు బెదిరింపు ఫోన్‌కాల్ చేసిన మట్టి మాఫియా
- బెదిరించి వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసిన రిపోర్టర్

చంద్రుగొండ, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త: చంద్రుగొండ మండలంలో రోజురోజుకు మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. చెరువులు ఫారెస్టు ప్రభుత్వ భూముల్లో ఎక్కడ బడితే అక్కడ జేసీబీల సహాయంతో రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ మట్టి తోలకాలు తోలుతూ లక్షలు గడిస్తున్నారు. సంబంధిత అధికారులను సైతం తమకు అనుకూలంగా మలుచుకొని వారానత కవరేజ్ చేయబోయిన రిపోర్టర్లకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంటే ఏ స్థాయికి మట్టి మాఫియా చేరిందో అర్ధమవుతుంది. అందులో భాగంగా సోమవారం విధి నిర్వహణలో భాగంగా మండలంలోని రావికంపాడు దుబ్బతండా గ్రామాల మధ్యలో ఉన్న చెరువు పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీ ద్వారా మట్టిని తోడి ట్రాక్టర్ల సాయంతో మట్టిని గ్రామాలకు తరలిస్తున్న క్రమంలో రవాణాకు అడ్డుగా ఉన్న చెరువు కట్టని



సైతం ధ్వంసం చేసి ట్రాక్టర్లు తిరేందుకు అనుకూలంగా దారిని ఏర్పాటు చేసి ఎంచక్క పట్టపగలు మట్టి మాఫియా ట్రాక్టర్లతో తోలుతున్నారు. అటుగా వెళ్లిన ప్రభాతవార్త రిపోర్టర్ జేసీబీ, మట్టి ట్రాక్టర్లను ఫోటోలు తీసి వచ్చిన రిపోర్టర్ ఫోన్‌నంబర్‌కు మట్టి మాఫియా తన మనుషులతో రిపోర్టర్‌కు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ఇప్పుడు దమ్ముంటే ఇక్కడికి రా అంటూ నీ సంగతి చూస్తామంటూ బెదిరించడంతో పాటు భయభ్రాంతులకు గురి చేశారు. బెదిరింపులకు పాల్పడ్డ పలువురు వ్యక్తుల వాయిస్ రికార్డు చేసి దాని ఆధారంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. జర్నలిస్టులను బెదిరించడంపై చంద్రుగొండ ప్రెస్ కమిటీ ముక్తకంఠంతో ఖండిస్తుంది. బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీఎం కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే హక్కు మాజీలకు లేదు

**- కండ్లు లేని వారికి అభివృద్ధి కనపడటం లేదు**

**- ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మూడోసారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారు**

**- తెలంగాణ వచ్చిందంటే అది కేసీఆర్ ఘనతే**

**- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి కేటీఆర్, వారి కుటుంబాన్ని విమర్శించే హక్కు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎక్కడిదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల కోసం సీఎం కేసీఆర్ ఏం చేశాడని ప్రశ్నించడం చూస్తే జాలి వేస్తుందని, కండ్లు లేని వారికి సీఎం కేసీఆర్ అభివృద్ధి ఎక్కడ కనిపిస్తుందని అన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఎవరెన్ని అవాకులు చవాకులు పేలినా సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమని, హ్యాట్రిక్ కొడతారని అన్నారు. దేశంలోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉందని, ఇది జగమెరిగిన సత్యం అని, ఇవి వాళ్లకు కనబడకపోవడం దురదృష్టకరం అని, కోట్ల రూపాయలతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారన్నారు. తెలంగాణ వచ్చిందంటే అది కేసీఆర్ ఘనతే, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన ఉద్యమం వల్లనే తెలంగాణ వచ్చిందని, కొట్లాడి తెచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు మొన్నటిదాకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉండి కేసీఆర్, కేటీఆర్‌ను తెగ పొడిగిన విషయం మర్చిపోయారా.. ఇంతలోనే ఇంత మార్పు ఎందుకు వచ్చిందని అన్నారు. ఏ స్వార్థం కేసీఆర్‌ను వారి కుటుంబాన్ని దుమ్మెత్తి పోస్తున్నారని, మేము కేసీఆర్, కేటీఆర్‌కు బాగా దగ్గరని చెప్పిన వాళ్లు ఆనాడు కేసీఆర్ గారికి ఎందుకు సలహాలు ఇవ్వలేకపోయారన్నారు. ఈనాడు తెలంగాణను తొక్కిపట్టారని అనడం చూస్తే వారికి మతి భ్రమించినట్లు భావిస్తున్నామన్నారు. సింగరేణి, కేటీపీఎస్ కార్మికులకు ఎంతో న్యాయం చేసిందని, సీఎం కేసీఆర్ గారే అన్న విషయం అందరికీ తెలిసిందేనని, ఎన్ని శక్తులు కలిసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ దే అధికారం, పగటి కలలు కనవద్దని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






## బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా జేవీఎస్ చౌదరి

*కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా జేవీఎస్ చౌదరి ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రకటించారు. ఈ సందర్భంగా జేవీఎస్ మాట్లాడుతూ... ఎంతో నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు కట్టబెట్టిన ప్రభుత్వ విప్ రేగాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కార్యకర్తలకు అందరికీ అనుక్షణం అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా జేవీఎస్‌ను ప్రకటించడంతో జిల్లాలో యువతలో నూతన ఉత్తేజం వెల్లువిరిస్తోంది.

## శేషగిరిభవన్‌లో ఘనంగా రజబ్‌ఆలీ వర్ధంతి

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*

ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజా నాయకుడు మహ్మద్ రజబ్ ఆలీ అని , ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో రజబ్‌ఆలీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత రజబ్ ఆలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలోన సాబీర్ పాషా మాట్లాడుతూ... రజబ్‌ఆలీ తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, సుజాతనగర్ ఎమ్మెల్యేగా సుధీర్ఘకాలం పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా హరిజన, గిరిజనులకు అందుబాటులో ఉంటూ వారిలో ఒక వ్యక్తిగా మెలిగిన వ్యక్తి రజబ్ ఆలీ అని కొనియాడారు. ఆదర్శంతమైన రాజకీయాలను కొనసాగించిన ఆయనలాంటి వారికి నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాలపాటి శేషయ్య, లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి, సోమయ్య, కారం రమేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ, అటవీహక్కుల చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*

గ్రామీణ ఉపాధిహామీ, అటవీ హక్కుల చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, వ్యవసాయ రంగ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాననయత ఇవ్వాలని బీకేఎంయూ జిల్లా నేతలు రేసు ఎల్లయ్య, యార్లగడ్డ భాస్కర్‌రావులు ఆరోపించారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని అందించారు. వ్యవసాయ రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలుకోసం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మూడు ఎకరాల భూ పంపిణీ కోసం వ్యవసాయ రంగ కార్మికులు ఉద్యమించాలన్నారు. వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, వాగబోయిన రమేష్, వజ్జా పగడయ్య, నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సిఫార్సు లేఖల పరిష్కారంపై నివేదికలు అందజేయాలి

*కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*

గ్రీవెన్స్‌డేలో ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన సిఫార్సు లేఖల పరిష్కారంపై నివేదికలు అందజేయాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్నిశాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు బుధవారం వరకు పరిష్కరించి నివేదికలు అందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పలు విజ్ఞప్తులు స్వీకరించారు.

## అమరజీవి రజబ్‌ఆలీ వర్ధంతి

*జూలూరుపాడు, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు... సీపీఐ సీనియర్ నాయకుడు అమరజీవి మహ్మద్ రజబ్ ఆలీ 27వ వర్ధంతిని సీపీఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ మాట్లాడుతూ... పేద ప్రజల సమస్యల కోసం తనవంతు కృషి చేశారని, తుదిశ్వాస వరకు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని, ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, గుడిమెట్ల సీతయ్య, రాజేశ్వరరావు, చాంద్‌పాషా, కొండా వీరయ్య, రామకృష్ణ, అశోక్ పగడాల, అఖిల్ పాల్గొన్నారు.

## నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానం

*కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం నాచారం గ్రామంలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి జగదాంబ సమేత జయలింగేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్స వాలకు హాజరుకావాలని రాష్ట్ర గవర్నర్ ప్రైవేట్ సెక్రటరీ భవానీ శంకర్ కలెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి ఈ ఆహ్వాన పత్రికను అందించారు. విశ్వకల్యాణార్థమై సర్వజనుల రక్షణ కోసం అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.



# టీఎస్‌పీఎస్సీ పేపర్‌లీకేజీపై సీఎం స్పందించాలి

**- రేపు హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి, నిరుద్యోగ మహాదీక్షను జయప్రదం చేయండి**

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:*

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించాలని, రేపు హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి, నిరుద్యోగ మహాదీక్షను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అద్యక్షుడు లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ, ఏఈ, గ్రూప్ 1 పేపర్లు లీకై రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగ యువత తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతుంటే వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం స్పందించరా అని అడిగారు. దీనివల్ల 30 లక్షల మంది వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి తీరని అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోనే 450 పై చిలుకు ఉద్యోగాలు అవసరం ఉంటే కేవలం 80 ఉద్యోగాలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. రేపు హైదరాబాద్ ఎస్వీకే సుందరయ్య పార్కు వద్ద పేపర్ లీకేజీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మహాధీక్ష చేపట్టిందని, విద్యార్థి, నిరుద్యోగ యువత అందరూ కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో బుర్రా వీరభద్రం, బోడ అభిమిత్ర, జమ్మి యశ్వంత్‌లు పాల్గొన్నారు.



# అంజీర పండ్లతో అంతా ఆరోగ్యమే...



- అంజీర పండులో 60కి పైగా రోగ నివారణ పోషకాలు ఉంటాయి
- అంజీర లాభం తప్ప నష్టం రాని పంట అంటున్న అన్నదాతలు

చంద్రుగొండ, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:

జిల్లాలోని కాదు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా మండలంలో అంజీరపండ్ల తోటలు సాగు చేసి ఔరా అనిపిస్తున్న బావబావమరిది అనర్నదాతలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...వివరాల్లోకి వెళితే... చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో అంజీరపండ్ల తోటలను సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ వాస్తవ్యులు చెరుకూరి ప్రసాద్, వారి బావ కృష్ణ మోహన్ అనే ఇద్దరు హైటెక్ అన్నదాతలు. గత 16 నెలలు క్రితం గానుగపాడు గ్రామంలో ప్రసాద్ తన సొంత భూమిలో ఈ అంజీర పండ్ల తోటని సాగు చేశారు. కొత్తరకం పండ్ల తోటలు కావడంతో ప్రభాతవార్త రిపోర్టర్ అన్నదాతలను ఇంటర్వ్యూ చేయగా... రైతులకు లాభ సబకమైన పంటలు అంటూ వారు తెలిపారు. మొదటి సంవత్సరానికి ఒక్కో ఎకరానికి లక్ష రూపాయల వరకు ఖర్చు వస్తుందన్నారు. ఒక్కో మొక్కని 25 రూపాయల నుంచి 30 రూపామయల వరకు ధర ఉంటుందన్నారు. ఒక్కో ఎకరానికి 400 నుంచి 500 మొక్కలు వరకు వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. రెండు సంవత్సరాలు పూర్తి కాకమునుపే పండ్లు కాస్తాయి. వాటిని డ్రై ఫ్రూట్‌గా మార్చేందుకు వారం రోజులు ఎండకు ఆరబెట్టి డ్రై ఫ్రూట్ మారిసేనత కేజీ 1500 నరుంచి 2 వేల వరకు పైగా వస్తుందన్నారు. ఈ ఫ్రూట్‌ను ఎక్కువగా అమెరికా లాంటి దేశాల్లో ఎక్కువ శాతం కొనుగోలు చేస్తుంటారు. ఈ ఫ్రూట్‌ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయన్నారు. అందుకు విజయవాడ నుంచి, ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు మార్కెటింగ్ ఉందన్నారు. ఈ డ్రై ఫ్రూట్ ఎకరానికి ఐదు నుంచి ఆరు క్వింటాలు దిగుబడి వసునతందన్నారు. ఈ పండ్లు 365 రోజులు కాస్తూనే ఉంటాయన్నారు. ఎక్కువగా ఏప్రిల్, మే నెలలో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. మూడు సంవత్సరాల వరకు ఈ చెట్లను కాపాడితే చాలు జీరో పెట్టుబడులతో ప్రతీ సంవత్సరం లక్షల రూపాయలు పొందవచ్చన్నారు. చెట్లకు ఎలాంటి వైరస్ లాంటివి సోకవు అన్నారు. అవకాశం ఉంటే ఆర్గానిక్ వాడుకుంటే మరి మంచిదన్నారు. మన ఇళ్లలోనే పశువుల పేడను ఎరువులుగాను ఆవు మూత్రాన్ని చెట్లపై స్ప్రే చేయడం వల్ల మొత్తం ఆర్గానిక్ తప్ప క్రిమిసంహారక మందులు వాడకపోవడం వల్ల పండ్లను తిన్న మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ డ్రైఫ్రూట్‌ని తిన్న వారిలో ముందుగానే 60కి పైగా రోగ నిరోధక పోషకాలు ఉంటాయన్నారు. రైతులు అంజీర వైపు దృష్టి సారిస్తే లాభాలు తప్ప నష్టాలు ఉండవని తెలిపారు.



**- అంజీర పండుతో 60 రోగాలు రాకుండా కాపాడుకోవచ్చు : రైతు చెరుకూరి ప్రసాద్**



అంజీరపండు తినడం వల్ల 60 రోగాల బారిన పడకుండా ముందుగానే మనుషుల ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. ఈ పండ్లను ఇతర రాష్ట్రాల్లో తెక్కువగా 2000 పైగా ఉంటుందన్నారు. అందుకే ఈ పండ్ల తోటలు సాగు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. మా బావ కృష్ణ మోహన్ సాకారంతో అనంతపూర్ జిల్లా నుంచి అంజీర మొక్కలు తెప్పించి మరి సాగు చేస్తున్నాం. ఓ రెండు మూడు సంవత్సరాలు కష్టపడితే చాలు తర్వాత నుంచి జీరో పెట్టుబడులతోనే లక్షలు సంపాదించవచ్చని సంతోషం వ్యక్తం చేశారు.

**- ఇష్టంగా అంజీర సాగు చేస్తున్నాం : కృష్ణమోహన్, అన్నదాత**



వ్యవసాయం చేయాలని చిన్ననాటి కోరిక. ఆ కోరికనే ఈ అంజీర పండ్ల తోటల ద్వారా తీర్చుకుంటున్న. తక్కువ పెట్టుబడితో ఏక్కువ లాభాలు వస్తాయి. ఈ పళ్లను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయన్నారు. అంజీర తోటకు మొదటిలోనే పెట్టుబడి తర్వాత జీరో పెట్టుబడులతో లక్షల రూపాయలు ఆశించవచ్చు. రైతులందరూ ఈ అంజీర సాగుపై దృష్టి పెడితే లాభం తప్ప నష్టం ఉండదు. మరికొన్ని నెలలు తరువాత అయితే స్వయంగా రైతులే మాకు వచ్చే లాభాలు చూడవచ్చు. ఇందుకోసమే ఇన్ని రోజులు మీడియా ముందుకు రాలేదు.

## మేలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు

ఖమ్మం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో సంఘ అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సంఘ చైర్మన్ నున్నా రాధాకృష్ణ హాజరై మే లో జరిగే మెన్ అండ్ ఉమెన్ రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణపై చర్చించారు. అదేవిధంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఖమ్మం ఉపాధ్యక్షుడు అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఉద్యోగోన్నతి పొందగా సంఘ సభ్యులంతా ఆయన్ను సన్మానించారు. నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యి తిరిగి అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన స్టాండ్లీజోన్స్, సారంగపాణిలను సంఘ సభ్యులంతా అభినందించారు. ఈ సమావేశంలో అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ యం.డి గౌస్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యం.డి. షఫీ, కోశాధికారి సుధాకర్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, రవి కుమార్, హాళీం, ముజాహిత్, మాధవి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాల్లో ప్రతిభ కనబర్చిన ప్రియదర్శిని విద్యార్థినులు

ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. ఏప్రిల్ 4న మెయిన్ టెక్ టెక్నాలజీస్, బెంగుళూరు వారు నిర్వహించిన వర్చువల్ నియామకాల్లో 150 మంది నమోదు చేసుకోగా అందులో 48 మంది విద్యార్థినులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ.. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు ప్రశంసించారు. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండి ఆత్మస్థైర్యం కలిగిన విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని, వారి నైపుణ్యాన్ని బట్టి అర్హతలను బట్టి మంచి స్థానాన్ని సాధించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హైదరాబాద్‌కు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:



ఈ నెల 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నియోజకవర్గం నుంచి హైదరాబాద్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లేందుకు, రెండవ విడత గొర్రెల పంపిణీపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ హైదరాబాద్ వెళ్లేందుకు ప్రతీ నియోజకవర్గం నుంచి ఆరు బసునసలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 13వ తేదీన సాయంత్రం నియోజకవర్గ కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో బస్సులు చేరునట్లు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలు హైదరాబాద్‌కు ఎంతో దూరం ఉన్నందున 14వ తేదీ ఉదయం 4 గంటలకు బయల్దేరే విధంగా సన్నద్ధం కావాలని, మార్గమధ్యలో అల్పాహారం, రాత్రి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని, హైదరాబాద్ వెళ్లేందుకు ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నాయని, నిర్ణీత సమయంలో చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పురందర్, అన్నిశాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.



సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

## ఐడీవోసీలో బిందుసేద్యపు యూనిట్ ఏర్పాటు

- ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:



ఐడీవోసీ కార్యాలయంలో మొక్కలు పరిరక్షణ (డ్రిప్) బిందుసేద్యపు యూనిట్ ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో మొక్కలు పరిరక్షణకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 18 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన బిందుసేద్యం యూనిట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రిప్ ఏర్పాటు వల్ల మొక్కలకు సమృద్ధిగా నీరు అందుతుందని అన్నారు. నీటి వృదాను అరికట్టి నీటి పరిరక్షణకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఐడీవోసీ కార్యాలయం అన్ని కాలాల్లో పచ్చదనం, చక్కటి లాన్‌తో ఆహ్లాదకరంగా ఉండాలని అన్నారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడుకోవాలనే లక్ష్యంతో నీటి సంరక్షణ చర్యలు పాటిస్తూ మొక్కలు సంరక్షణకు డ్రిప్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, డీఆర్‌వో అవోక్ చక్రవర్తి, కార్యాలయం అధికారి సముద్రాల విజయ్‌కుమార్, బిందుసేద్యం వరంగల్ మేనేజర్ భవాని ప్రసాద్, సిబ్బంది రమేష్, బాలాజీ, ప్రశాంత్, కృష్ణయ్యలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలి

## - కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హైదారాబాద్‌లో 125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జన సమీకరణ ఏర్పాట్లపై నియోజకవర్గ ఇంఛార్జి, అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న హైదారాబాద్‌లో ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గాల నుండి 300 మంది పాల్గొనేలా మండలాల వారీగా జన సమీకరణ చేపట్టాలని అన్నారు. నియోజకవర్గానికి ఆరు బస్సులను పాటు చేసి ప్రతి బస్సులో ఒక లైజన్ అధికారికి కార్యక్రమంలో పాల్గొని తిరిగి మండల కేంద్రాలకు చేరేవరకు బాధ్యతలు అప్పగించాలని, ఎంపీడీవో, తహశీల్దార్ స్థాయి అధికారులను లైజన్ అధికారులుగా నియమించాలని తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి వచ్చేవారికి టిఫిన్, మధ్యాహ్న భోజనం, డిన్నర్, వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేయాలని, ఈ కార్యక్రమం కోసం తీసుకెళ్ళే 30 వాహనాలకు ఫ్లెక్సీలు అమర్చాలని, ఎస్కార్ట్ సిబ్బంది ఉండాలని సూచించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణు మనోహర్, జెడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, ఆర్డీవో టి. కిషన్‌రావు, ఏసీపీ ప్రసన్న కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యతనివ్వాలి

## - కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: గ్రీవెన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డేను పురస్కరించుకొని ఐడీఓసీలోని సమావేశం మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి విజయ్ కుమార్ తనకు 1.10 ఎకరాల పొలం ఉందని, ప్రక్కనున్న రైతు తన 5 కుంటల పొలాన్ని కలుపుకొని సాగు చేసుకుంటున్నట్లు, సర్వే చేయించి తన పొలానికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరగా తగిన చర్యలకై ఏడీ సర్వేలాయండ్ రికార్డ్సను ఆదేశించారు. వైరా మండలం సోమవరం గ్రామానికి చెండిన రాహుల్‌సాయి తాను వికలాంగుడనని, వికలాంగ ధృవీకరణకు సదరం క్యాంపు ఏర్పాటుకు అర్జీ సమర్పిచంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూసుమంచి మండలం గట్టు సింగారానికి చెందిన గుగులోతు బాలు తనకు గన్యాతండా సర్వే నెంబర్ 102/1 లో 1.00 ఎకరం, 127/ఏ లో 1.1250 ఎకరం భూమి ఉన్నట్లు, అట్టి భూమిని ఖాతా నెంబర్ 729 పాస్‌బుక్‌లో కలపాలని కోరగా తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామానికి చెందిన వంకాయల పుల్లమ్మ సర్వే నెంబర్ 14లో 3.24 ఎకరాల భూమికి అసైన్డ్ పట్టా ఇప్పించాలని దరఖాస్తు సమర్పించగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. అదేవిధంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన శివరామకృష్ణ సర్వే నెంబర్లు 340/అ/అ/1, 339/అ, 334/2/28/2/1/2, 334/2/45/4/అ/2 లలో అనధికార లే అవుట్లు చేశారని, గతంలో ఉన్న రహదారిని మూసివేసి అక్రమ ప్రహరి గోడ కట్టారని, తగిన చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించగా తగిన చర్యలకై జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.



స్థానికి రమణగుట్టకు చెందిన రమణ తాను పశుసంవర్ధక శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందానని, ఇంకా తనకు పెన్షన్, పీఆర్సీ ఇంకా మంజూరు కాలేదని, వాటిని ఇప్పించాలని కోరగా తగిన చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. కల్లూరు మండలం చిన్న కోరుకోండికి చెందిన వేల్పుల అమృతమ్మ తనకు 1999లో ఇళ్ల పట్టా ఇచ్చారని, కానీ స్థలం చూపించలేదని చర్యలు తీసుకోవాలని కోరగా పరిశీలించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. మధిర మండలం విద్యాపురంకు చెందిన బిందు తాను ప్రమాదంలో ఆరు నెలల క్రితం ఎడమకాలు కోల్పోయానని, సదరం క్యాంపులో స్లాట్‌బుక్‌కు అవకాశం కల్పించాలని అర్జీ సమర్పించగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: ఐఎఫ్‌టీయూ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర సమావేశం నగర అధ్యక్షులు జెట్టి గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 19000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, ఉపాధి కల్పిస్తానని వాగ్దానం చేశారే తప్ప ఆచరణలో ఎక్కడా చేసి చూపించలేదన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గురవయ్య, కిన్నెర నారాయణ, పుల్లయ్య, కాంతయ్య, రెడ్డి, వెంకట నారాయణ, పార్థు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.







# హజ్ యాత్రకు ఇండియా నుండి 1,80,000 మంది ఎంపిక



ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఇండియా హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రకు భారతదేశం నుండి 1,80,000 మంది వెళ్లనున్నట్లు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు షేక్. మక్బూల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ముస్లిం తన జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని అల్లా ఆదేశించారని, హజ్ యాత్రకు తెలంగాణ రాష్ట్రం నుండి 5278 మంది, ఉమ్మడి ఖమ్మంజిల్లా నుండి 62 మంది హజ్ యాత్రికులు లాటరీ పద్ధతిలో ఎంపికయ్యారన్నారు. ఎంపికై వచ్చిన కవర్ నెంబర్ ప్రకారం యూనియన్ బ్యాంక్ ద్వారా గానీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా గానీ రూ.8,1800/-ల చలానా చెల్లించాలన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 12వ తేదీలోగా ఫిట్‌నెస్, కోవిడ్ వ్యాక్సిన్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్, బ్యాంక్ పాస్‌బుక్, ఆన్‌లైన్ చేసిన దరఖాస్తు కాపీలను హైదరాబాద్‌లోని రాష్ట్ర హజ్ హౌస్‌లో అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన యాత్రికులకు మక్బూల్ శుభాకాంక్షలు తెలిపారు.

# 50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాం.. పాస్ పుస్తకాలివ్వండి

## - గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన వి.వి. పాలెం రైతులు

## - స్పందించిన కలెక్టర్.. నివేదిక అందించాలని తహశీల్దార్‌కు ఆదేశం

ఖమ్మం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: లంబాడి గిరిజన తెగకు చెందిన మేమంతా గడిచిన యాభై సంవత్సరాలుగా మా గ్రామంలోని భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అయిన తమకు పాస్ పుస్తకాలు మంజూరు కాలేదని వి.వి. పాలెం గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించుకున్నారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 101లో ఉన్న సుమారు 164 ఎకరాల భూమిలో సాగు చేసుకుంటున్న రైతులకి తెలంగాణ పాసు పుస్తకం, రైతుబంధు, రైతు భీమా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 164 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ బ్రతుకుతున్న వందమంది రైతులకు హక్కులు కల్పించి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఆ భూమికి ప్రభుత్వం పూర్వం పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం ఎవరికీ తెలంగాణ పాస్ పుస్తకం మంజూరు కాలేదని తెలిపారు. అలాగే ధరణిలో కూడా నమోదు కాలేదన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రైతుబంధు, రైతు భీమా తమకు వర్తింపజేయాలని కోరారు. ఈ భూమిలో రెవెన్యూ అధికారులు గత కొద్ది రోజులుగా సర్వే జరుపుతున్నారని, అయినప్పటికీ తమకు న్యాయం జరగలేదని తెలిపారు. తమ విన్నపాన్ని సహృదయంతో పరిశీలించి తెలంగాణ పాస్ పుస్తకం మంజూరు చేయడంతో పాటు రైతుబంధు, ధరణి పథకాలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వెంటనే స్పందించిన కలెక్టర్ గౌతమ్ తహశీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుసటి రోజే సంబంధిత సమాచారం తనకు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు.

# పర్ణశాలను సందర్శించిన ఏటూరునాగారం ఏఎస్పీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ కుటుంబసభ్యులతో కలిసి సోమవారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని సందర్శించి తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని ఆలయ అధికారులు ఏఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సై కేశవ్, పలువురు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విప్‌ను కలిసిన బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కోలేటి భవానీశంకర్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్10:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును సోమవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ నందు బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ అధికార ప్రతినిధి కోలేటి భవానీశంకర్ కలిశారు. నూతనంగా అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికి ఘన సన్మానం



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్10:

బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఇర్ప రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం మణుగూరు బీఎస్పీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తొలుత పూలగుచ్చం అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు, పాక వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, అలెం కోటి, పూనెం నరేష్, శివ, మల్లిఖార్జున్‌రావు, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలలితాత్రిపుర సుందరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్10:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బంగ్లాస్ కాలనీలోని శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవి అమ్మ ఆలయంలో ఈ నెల 8 నుండి 10 తేదీ వరకు పంచమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, రాముడు, డాక్టర్ శేషగిరి, ఏరియా అధికారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

**-మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్10:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మణుగూరు ఆర్టీసి డిపో ఆవరణలో సిబ్బంది కటుంబు సభ్యుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లను అందజేయడం జరుగుతుందని, ఏదైనా సమస్య ఉంటే వైద్య సిబ్బందిని కంటి ఆపరేషన్‌కు పంపుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, మూర్తి, వైద్య సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వారాంతపు సంతకు స్థలంలేక వ్యాపారస్తుల చింత

అశ్వాపురం,ఏప్రిల్10,ప్రభాతవార్త.



అశ్వాపురంలో వారాంతపు సంతకు స్థలంలేక సర్పంచ్ బానోత్ శారద,వార్డుసభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డితోపాటు వ్యాపారస్తులు సోమవారం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.అశ్వాపురం ప్రధాన కూడలినుండి తహశీల్దార్, ఎంపీడీఓ,ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్ళే రహదారికి ఇరువైపులా, బస్టాండ్ ప్రాంగణంలో యేండ్ల తరబడి సోమవారం సాయంత్రం వారాంతపు సంత నిర్వహించేవారు.ఇటీవల మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సులు బస్టాండ్‌కు రావడంతో సంత నిర్వహించుకునే వ్యాపారస్తులకు ఆటంకం కలుగుతోంది.వారాంతపు సంత నిర్వహణకు మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కనేవున్న రోడ్లు,భవనాల శాఖకుచెందిన ఖాళీస్థలాన్ని కేటాయించాలని పాలకవర్గసభ్యులు గతంలో కలెక్టర్‌ను కోరినప్పటికీ,కలెక్టర్ కార్యాలయంనుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో గతంలో నిర్వహించిన చోటే సంత కొనసాగిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్త నిర్వహణకు స్థలం కేటాయించాలని లేదా సంతరోజు బస్టాండుకు బస్సులు రాకుండా ఆపాలని పాలకవర్గం,వ్యాపారస్తులు కోరుతున్నారు.

## సీపీఐ ప్రజాపోరుయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అశ్వాపురం,ఏప్రిల్10,ప్రభాతవార్త.




ఈ నెల 14నుండి ప్రారంభమయ్యే సీపీఐ ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వర రావు కోరారు.సోమవారం ఆయన ఇంటింటికి సీపీఐ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సీపీఐ మండల సహాయకార్యదర్శులు మేలపురం సురేందర్‌రెడ్డి, రాయపూడి రాజేష్ నాయకులు ఈసపల్లి పవన్‌సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబు, మద్దుశెట్టి నర్సింహారావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 14న మంచిర్యాలలో జోడో బహిరంగ సభ

**- హాజరవుతున్న మల్లిఖార్జున ఖార్గే**

**- ప్రజల కోసమే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర**

**- విలేకరుల సమావేశంలో మల్లు నందిని**

ఖమ్మం,ప్రభాతవార్త ఏప్రిల్ 10:



మంచిర్యాలలో ఈనెల 14న జరిగే జోడో భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు తరలి రావాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆ బహిరంగ సభకు ఆలిండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే హాజరవుతున్నారని, పార్టీ శ్రేణులు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. సోమవారం ఖమ్మంలోని ప్రజ్ఞా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దగా పడిన తెలంగాణ ప్రజల కోసం సీఎల్పీ నేత పాదయాత్ర చేస్తున్నారని, మార్చి 16వ తేదీన భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి హాత్ జోడో పాదయాత్రను ప్రారంభించారని, అది ఈనెల 14వ తేదికి మంచిర్యాల చేరుకుంటుందని, ఆరోజు భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు.

**- రాహుల్‌పై అనర్హత వేటును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు :**

అదాని అక్రమ వ్యాపార లావాదేవీలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేసినందున బీజేపీ ఆయనపై అనర్హత వేటు వేసిందని వారు ఆరోపించారు. రాహుల్‌లపై బీజేపీ కక్ష సాధింపు చర్యలకు దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, అదే సందర్భంలో రాహుల్‌గాంధీకి అండగా నిలబడుతున్నారని వారు పేర్కొన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు, విద్యార్థులు సామాన్య ప్రజలు కేసీఆర్ పాలనలో అడగడుగునా మోసపోయారని వారు ఆరోపించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు, టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల పరీక్షల పేపర్ లీకేజీలు, లిక్కర్ స్కాములతో కేసీఆర్ పాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ గంగలో కలిసిపోయాయని, లిక్కర్ స్కాంతో పాటు లిక్కర్ అమ్మకాలను పెంచడం వలన అనేక మంది మహిళల మంగళసూత్రాలు తెగుతున్నాయన్నారు. తెలంగాణలో ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జూడో యాత్ర తొలి మహాసభ లక్షలాది మందితో జరిగిందని, అదేవిధంగా మంచిర్యాలలో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్, పుచ్చకాయల వీరభద్రం, పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గజిని, అపరిచితుడిలా వ్యవహరిస్తున్న పొంగులేటి

*- భూ కబ్జాదారులు ఎవరో బహిరంగ చర్చకు సిద్ధమా..?- సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే ఊరుకోం- ఎమ్మెల్యే హరిప్రియ*



ఇల్లెందు, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హెచ్చరించారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక గజిని, అపరిచితుడిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు సీఎం కేసీఆర్ దేవుడని, పొగిడిన పొంగులేటి తీరు ఇప్పుడు చూస్తే ఆశ్చర్యంగా ఉందన్నారు. భూ కబ్జాదారులు ఎవరో బహిరంగ చర్చలు రావాలని సవాల్ విసిరారు. ఓడిపోయిన కోరం కనకయ్యని జెడ్పీ ఛైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిన సీఎం కేసీఆర్‌ను విమరిస్తున్నారంటే, ఏమీ ఆశించి పొంగులేటితో తిరుగుతున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇల్లెందు సమస్యల పట్ల ఏ రోజూ అసెంబ్లీలో నోరు మెదపని కనకయ్య ఈరోజు ఆత్మీయసమేళనాలలో రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒకసారి పొంగులేటి, కోరం కనకయ్యలు ఆత్మ విమర్శ చేసుకొని ప్రజాక్షేత్రంలోకిరావాలనిసవాల్ విసిరారు. మాజీ మంత్రిగా కొనసాగి జూపల్లి కృష్ణారావు కూడా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పొగుడుతూ చంద్రబాబునాయుడు, రోశయ్య కంటే కూడా కేసీఆర్ దేవుడన్న రోజు మర్చిపోయారా అని ప్రశ్నించారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల మీద బీఆర్ఎస్ పార్టీ మీద పొగుడుతూ మీరు చేసిన ప్రసంగాలను ఒకసారి మీరే చూడాలని, లేదా తమకు అవకాశం ఇస్తే మేమే స్వయంగా మీ ప్రసంగాలను తిరిగి చూపిస్తామని అందుకు సిద్దమా అని ప్రశ్నించారు. సీతారామ న రపాజెక్టు మీద మాట్లాడుతున్న కోరం కనకయ్య ఆనాడు ఆ పనులు ఆగిపోయినప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉన్నది గుర్తుందా, ఎందుకు ఆనాడు మాట్లాడలేదు, కేవలం రాజకీయ ఉనికి కోసం మీ స్వలాభం కోసం సీఎం గారిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. భూకబ్జాల పేరుతో దందాలు నడుపుతున్న కోరం కనకయ్య ఏవైతే విమర్శలు చేస్తున్నారో ఆ విమర్శలు ఒకసారి సరిచూసుకోవాలని, ఇల్లెందు గడ్డమీదకు వచ్చి మాట్లాడటానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఓడిన మీకు జడ్పీటీసీకి పోటీ చేసే అవకాశం ఇచ్చి, జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి గౌరవాన్ని ఇస్తే సీఎం కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం నీచమైన చర్య అన్నారు. ఏనాడు ఇల్లెందు నియోజకవర్గ సమస్యల పట్ల అసెంబ్లీలో ప్రస్తావించని, మీరు ఇప్పుడు చిన్న పిల్లాడిలా మాట్లాడటం ఏంటని ఎద్దేవా చేశారు. కోయగూడెం ఓసీ వద్ద భూములు కోరం లక్ష్మి పేరు మీద భూకబ్జాలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఏవైతే మీరు చేస్తున్న ఆత్మీయ పలకరింపుల పేరుతో ప్రతి ఇంటిని తడుతున్న మీరు ఆ ఇంట్లో ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడగండని గుర్తు చేశారు. తన తండ్రి సీతారామ్‌నాయక్ భూకబ్జా అని అనడం సరికాదని, తన భూమి న్యాయపరంగా, చట్టపరంగా కొట్లాడి సాధించుకున్నారని, 2010లో తాను విద్యార్థిగా ఉన్నానని, అప్పుడు తాను ఎమ్మెల్యేని కాదని ఎలా భూకబ్జాలకు తన మద్దతు ఎలా ఉం టుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్యకర్తలే తమ సైనికులని, వారితోనే ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు బీఆర్ఎస్ గెలవడం ఖాయమని ఎమ్మెల్యే హరిప్రియ స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పీఏసీఎల్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు పెండ్యాల హరికృష్ణ, పీవీ కృష్ణారావు, కుంట నవాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మండల పరిధిలోని ఆజాద్‌నగర్ నుంచి ఇందిరానగర్ వరకు ఎస్టీఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.1.20 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించనున్నారు. వీటితో పాటు మూడు డీఎంఎఫ్ నిధులతో నిర్మించే అంతర్గత సీసీ రోడ్డు పనులను కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, వైఎస్ ఎంపీపీ ప్రమోద్, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరావు, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, సీడీపీవో ప్రసన్న, బీట్ ఆఫీసర్ హీరాలాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం, పంచాయతీ కార్యదర్శి నీలిమరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఘాజి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వేతన సవరణపై విద్యుత్తు ఉద్యోగుల ఆందోళన



ఇల్లెందు, ప్రభాతవార్త : ప్రజలకు వెలుగును పంచి మేము చీకట్లో జీవిస్తున్నామంటూ వేతన సవరణ ఏదీ సారూ అంటూ టేకులపల్లి సబ్ డివిజన్లో పనిచేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు యాజమాన్యం తీరుప ఆందోళన వ్యక్తం చేశారు. టేకులపల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్లో సోమవారం ఉద్యోగులు తమ సమస్యలపై ఈనెల 17న జరప తలపెట్టిన సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని సబ్ డివిజన్ నాయకులు హట్కర్ దేవా, ప్రసాద్, జర్పుల రాజేందర్, దేవ్‌సింగ్, లక్ష్మినారాయణలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఆర్థిక సమస్యల గురించి స్పందించాలని, విద్యుత్తు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని, వెంటనే వేతన సవరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి క్షణం ప్రజలకు విద్యుత్తులో ఎటువంటి అంతరాయం లేకుండా వెలుగులు పంచే తాము చీకట్లో జీవిస్తున్నామని ప్రభుత్వం విద్యుత్తు సంస్థ యాజమాన్యం తమ సమస్యలు కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యుత్తు సంస్థ యాజమాన్యం విద్యుత్తు శాఖ విధులు నిర్వహిస్తున్న తమకు నాలుగేళ్లకు ఒకసారి సిబ్బందికి ఇవ్వాల్సిన వేతన సవరణ ఇవ్వడం లేదని, విద్యుత్తు సంస్థలో ఆర్టిజన్లను న్యాయబద్ధమైన డిమాండ్లను సంస్థలో పనిచేస్తున్న 23,667 ఆర్టిజన్లను 2017లో రెగ్యులర్ చేశామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్లను కన్వర్షన్ ఇవ్వాలని, ఒకే సంస్థలు వేరువేరు రూల్స్ ఉండకూడదని వారు కోరారు. కార్యక్రమంలో విద్యుత్తు సిబ్బంది హట్కర్ దేవా, ప్రసాద్, దేవ్‌సింగ్, లక్ష్మినారాయణ, రాజేందర్, పవన్, అబ్దుల్లాలు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా పులిగండ్ల



ఇల్లెందు, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఇల్లెందు నియోజకవర్గం నుంచి పులిగండ్ల మాధవరావు నియమితులయ్యారు. ఈ నియామకాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కేటాయించే పనులకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని మాధవరావు తెలిపారు.

## స్విమ్మింగ్ శిక్షణ కోసం ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈత కొలను ఈనెల 17న ప్రారంభిస్తున్నామని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సోమవారం తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉండటానికి, మానసిక ఉల్లాసానికి ఈత అనేతి చాల చక్కటి క్రీడ అని తెలిపారు. చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనందున అనారోగ్యం పాలవుతున్నారని, స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్‌లోని స్విమ్మింగ్ పూల్‌ను ఉపయోగించుకొనేందుకు ఉత్సాహవంతులైన ఉద్యోగులకు, వారి పిల్లలకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆసక్తి గల ఉద్యోగులు జీఎం కార్యాలయంలో పర్సనల్ విభాగంలో సంప్రదించ గలరని జీఎం తెలిపారు.

## అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



ఇల్లెందు, ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించాలని సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. జీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాలో ఏప్రిల్ 14న 132 జయంతి సందర్భంగా జేకే కాలనీ బస్టాఫ్ ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద ఉదయం తొమ్మిదిన్నర గంటలకు వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు, ఉద్యోగులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, ఎస్సీ లైజనింగ్ అధికారి కె.శ్రీనివాసరావు, ఎస్టీ లైజనింగ్ అధికారి ఉండం బ్రహ్మం, ఎస్టీ ఏరియా ప్రెసిడెంట్ వి.కిషన్, బి.రామారావు, మేకల శంకర్, లింగాల జగన్నాథం, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విమల రణదివే జయంతి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : సీఐటీయూ నాయకత్వంలోని మహిళా ప్రాతినిద్యం పెంపు కోసం పోరాడిన విమల రణదివే జయంతి వేడుకల్ని ఇల్లెందు లో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి మాట్లాడారు. విమల రణదివే చేసిన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో కుమారి, లక్ష్మి, సలేంద్ర, ఉమాదేవి, స్వరూప, మంజుల, కోటేశ్వరి, మౌనిక, రాంబాయి, రాజయ్య, బిక్కులాల్, నాగేశ్వరరావు, వెంకన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్‌లో 12రకాల వస్తువులు పంపిణీ చేయాలి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కావిడగుండ్ల గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని పివైఎల్, పిఓడబ్ల్యూలు డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు కలిపి 10 కేజీల సన్న బియ్యం, వంట నూనె, కందిపప్పు, పెసర పప్పు, గోదుమపిండి, పంచదార, టిపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, సబ్బులు తదితర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం గత 4సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలం వెళ్ళదీస్తున్నారని



అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాడిస లక్ష్మణ్, కంగాల భూలక్ష్మి, తెల్లం సత్యం, సమత గ్రామస్థులు పాల్గొన్నారు.




## విజయమారుతి శర్మకు ఘన సత్కారం

దమ్మపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



దమ్మపేటకు చెందిన ప్రముఖ సిద్ధాంతి, బ్రహ్మశ్రీ విజయమారుతీ శర్మను స్థానిక సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా సత్కరించడం జరిగింది. తేజస్వి జ్యోతిష వాస్తు వేద పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో పంచాంగ రజతోత్సవ వేడుకలను పురష్కరించుకొని ఉగాది పురస్కారాలను అందజేశారు. వేద వేదాంగ విద్యలను కాపాడుతూ వైదిక ధర్మములను ఆచరిస్తూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ సనాతన ధర్మములను సంరక్షిస్తూ విశేష కృషి చేసినందులకు గాను కామవరపు విజయ మారుతీశర్మకు "స్మార్త విద్యా భూషణ" బిరుదుతో సత్కరించారు. ఈ బిరుదు పొందినందుకు గాను ఆయను మందలపల్లి ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ, దమ్మపేట ఆర్యవైశ్యులు దారా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

**- మసీద్ మౌజన్‌లకు నూతన వస్త్రాలు బహుకరించిన ఎమ్మెల్యే సండ్ర**

కల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కల్లూరులో 275 మంది ముస్లిం సోదరులకు అందించనున్న రంజాన్ కిట్లను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సోమవారం కల్లూరులోని జామె మస్‌జిద్‌లో పంపిణీ చేశారు. అదే విధంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన సొంత ఖర్చుతో సత్తుపల్లి నియోజకవర్గంలోని మసీద్ లలో ఆలిం, మౌజన్‌లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైందని, రంజాన్ మాసం సందర్భంగా నిష్టతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు పండుగను ధనిక, పేద, బేధం లేకుండా సుఖ సంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఆలీ, ఇమామ్, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్లి,



మాజీ కోఆప్షన్ సభ్యులు యాకుబ్ అలి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, మండల మైనార్టి సెల్ అధ్యక్షులు రవూఫ్, అమీరుద్దీన్, అయుబ్, హనీఫ్, ఇస్సాక్, షఫి, ఎంపిటిసి సభ్యులు మాదిరాజు లక్ష్మణరావు, కొండూరు కిరణ్‌కుమార్, అఫ్రోజ్, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, ఆలయ డైరెక్టర్లు బానోత్ బాలు, అజ్మీరా జమలయ్య, పాలడుగు శంకర్‌రావు, నాయకులు రాచమళ్ళ నాగేశ్వర రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్ పాల్గొన్నారు.

## పార్టీకి కట్టుబడి ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



దమ్మపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం దమ్మపేటలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి ఏదో ఒకరూపేనే సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించడం సరైన పద్దతి కాదని పార్టీకి కట్టుబడి అందరూ పనిచేయాలని పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఎంతో మందికి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, యార్లగడ్డ బాబు, సున్నం రాము, పానుగంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన నాయకుడు సర్వాయి పాపన్నగౌడ్

**ఎమ్మెల్సీ బాలసాని**

పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సోమవారం హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బాలసాని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన పాపన్నగౌడ్ బడుగు,



బలహీనవర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన బహుజన నాయకుడుని, ధైర్య సాహసాలతో పోరాటం చేసి మొగలాయి చక్రవర్తులపై యుద్ధంలో గెలిచి సామ్రాజ్యాన్ని నిర్మించారని, ఆయన స్ఫూర్తితో మన గౌడ బిడ్డలందరూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కుక్క శ్రీనివాసరావు, చింతపాటి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటీసీ పానుగళ్ల పద్మ, ఈడ రత్తమ్మ, గోద చెన్నారావు, వట్లపల్లి శివశంకర్‌రావు, వంగా గిరిజాపతిరావు, మల్లేల శ్రీనివాసరావు, వజ్జూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్ ఫ్యాన్స్‌ను కలిసిన ప్రభాస్ పిఎ

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ప్రభాస్ ఫ్యాన్స్‌ను ప్రభాస్ పిఎ రామకృష్ణ సోమవారం కలిసారు. ఈ క్రమంలో పట్టణంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు తినిపించి కొంతసేపు మాట్లాడారు. ఈ క్రమంలో ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ బాధ్యులు దండు శ్రీనివాసరాజు, పాటి ధనబాబు, కె చైతన్య, అప్పాజి, ఎస్‌కె మస్తాన్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం

కల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



కల్లూరులో ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్‌లో ఉన్న మారెమ్మ తల్లి దేవాలయ ప్రధమ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గత ఐదు రోజుల నుంచి దేవాలయంలో గణపతి పూజ, కుంకుమార్చన, దీపారాధన, బోనాలు సమర్పణ, జలాభిషేకం, అమ్మవార్ల ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఐదు రోజుల నుంచి జరుగుతున్న ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సర్పంచ్ లక్కినేని నీరజా, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, దేవాలయ స్థాపకులు నాగమల్లేశ్వరరావు, మరియమ్మ, ఎక్సైజ్ సీఐ మేచర్ల రాధ, మూకర రుక్మిణి, నాగరాజు, అర్చకులు శర్మ, గ్రామ పాలకవర్గం, ప్రముఖులు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఆదరించండి



పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఆందరించాలని, రానున్న ఎన్నికలకు బీఆర్ఎస్ మళ్లీ పట్టం కట్టాలని జెడ్పిటీసీ చెక్కిలాల మోహన్‌రావు అన్నారు. సోమవారం గౌరారం గ్రామంలో ఇంటింటికీ తిరిగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ముద్రించిన కరపత్రాలను అందజేస్తూ 12 న మండాల పాడులో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. గ్రామంలోని అన్ని వీధులలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిడి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణ రావు, వైస్ సర్పంచ్ వేల్పుల సీతయ్య,గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది పరీక్షకు ఒకరు గైర్హాజరు

కల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షల్లో 704 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్షలను తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేశారు.

## బాబోయ్ ..ఎండలు

## -భానుడి ప్రతాపంతో రహదారుల నిర్మానుష్యం
## -చల్లని పానీయాలతో సేదతీర్చుకుంటున్న ప్రజలు



కారేపల్లి, ఏప్రియల్ 10, ప్రభాతవార్త

సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్తాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలపైన నమోదు కావటంతో కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి,. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక ం కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ప్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం మరింత పెరగడంతో ఎండ వేడిమికి ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతున్నాయి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతో నానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారులు పలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్ల పై బడిన వృధ్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న పొంగులేటి: ఎమ్మెల్యేరాములునాయక్



వైరా, ఏప్రిల్10,ప్రభాతవార్త:

పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మతిభ్రమించి లయ తప్పి మాట్లాడుతున్నాడని, సొంత ఏజెండా లేని నీవా కెసిఆర్‌ను విమర్శించేది అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని శాసించే ఉన్మాదం నీది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీ పని అయిపోయిందని అవాక్కులు, చెవాక్కులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు నీ అహంకారం అహంబావం ప్రజలు గమనిస్తూ ఉన్నారని, డబ్బుతో రాజకీయాలు లేవని అన్నారు. ఇప్పటికే నీ అనుచరులు బయటకు రాలేక ప్రజల్లో మొఖం చూపినలేక అయోమయ పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా పొంగులేటి శ్రీనివాసరెడ్డి భజన చేసే నాయకులు తెలుసుకుంటాని పార్టీలో ఉండి వ్యతిరేకంగా పనిచేస్తే వారికి కఠినచర్యలు తప్పవని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హరిహరబ్రహ్మాదులు అడ్డుపడిన పదికి పది సీట్లు బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమని ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి పావని, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు-ఇతరుల జోక్యం సహించేది లేదు



### మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు

వైరా, ఏప్రిల్10,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో ఇతరులు జోక్యం చేసుకుంటే సహించేది లేదని పాలకవర్గ సభ్యులు సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని వైరా మున్సిపాల్ కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గతంలో జరిగిన విషయంతో నాకు సంబంధం లేదని అన్నారు. వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపాలిటీ సిబ్బంది ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలో ఏం జరిగిందో తనకు తెలియదనాననరు. ఇప్పటి నుండి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగులు ఒకరి పనిలో ఒకరు జోక్యం చేసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల పారిశుధ్య పనులు చేయాలని అంటూ బిల్ కలెక్టర్‌లు నిబంధనలకు అనుగుణంగా తాము కేటాయించిన పనులు చేయాలన్నారు. మున్సిపాలిటీలో ఇతరుల జోక్యం చేస్తే సహించేది లేదని, కౌన్సిలర్లు నేరుగా సమస్యలు ఉంటే నాతోనే సంప్రదించాలని వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. సెలవు కావాల్సిన ఉద్యోగులు వ ు ం ద ் ు గా తనను సంప్రదించాలని చెప్పారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించేం దుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఇక్కడ పనిచేసే సిబ్బందిపై ఎలాంటి చిన్న ఆరోపణలు వచ్చిన సహించనని స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యులతో సమన్వయం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆదుకోవడంలో ప్రతిఒక్కరూ ముందుండాలి



వైరా, ఏప్రిల్10,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలను ఆదుకోవడంలో ప్రతిఒక్కరూ ముందుండాలని, ఆ విధంఆ కులమతాలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్ధిని, విద్యార్ధులకు వారి అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించడంలో భాగంగా అందరూ కలిసి పనిచేయాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు తెలిపారు. తాటిపూడి ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వారి కుమారుడు, కోడలు రాకేష్, మౌనిక దంపతుల పెళ్లిరోజున పురస్కరించుకొని రూ.3వేలు విలువ చేసే భోజనం చేసే ప్లేట్లను విద్యార్ధిని, విద్యార్ధులకు అందజేశారు. విద్యార్ధులు కష్టపడి చదువుకోవాలని, తదనంతరం వారి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లయన్స్ క్లబ్ రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు అబ్బూరి రమేష్, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, మాజీ సర్పంచ్ ఇలారపు వాసు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది శారద, రాణి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమీషనర్



వైరా, ఏప్రిల్10,ప్రభాతవార్త:

వైరా మున్సిపాల్ కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌ని కలిశారు. ఈ కార్యక్రమంలో దార్న వెంకటేశ్వర్లు, వార్డు ఆఫీసర్ షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 10

సింగరేణి మండలం బిఆర్ఎస్ పార్టీ గుంపెల్లగూడెం గ్రామశాఖ అధ్యక్షులు బానోతు వీరన్న (చక్రం) పుట్టినరోజు వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్ట్ కార్యాలయంలో మండల అధ్యక్షులు పెదబోయిన ఉమా శంకర్ ఆద్వర్యంలో నిర్వహించారు. కేక కట చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటి సభ్యులు, సర్పంచ బానోతు కుమార , సొసైటీ డైరక్టర్ మర్సకట్ల రోశయ్య, డైరక్టర దేగల ఉపేందర్, షాదీఖానా చైర్మన్ షేక్ ఫఫీ, మండల మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్, యూత్ ప్రదాన కార్యదర్శి బానోతు కోటి, మైనార్టీ నాయకులు షేక్ షంషీద్దిన్, కార్యాలయం ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

## జోష్ నింపిన పొంగులేటి పర్యటన



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 10

మండలంలో ఆదివారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించిన నేపద్యంలో అభిమానుల్లో ఉత్సాహం పెల్లుబికింది. ఎండ వేడిమిని లెక్కచేయకుండా అభిమానులు పాల్గొని తమ నాయకుడ్ని చూసేందుకు ఆసక్తి కనబరిచారు. పొంగులేటి అనుచరుడు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వల్ప వ్యవదిలోనే భారీగా అభిమానులు తరలిరావడం విశేషం. స్తానిక నాయకులను తోసుకుంటూ అభిమానులు పొంగులేటిని కలిసి తమ సమస్యలను వివరించారు. మరోమారు ఈ ప్రాంతంలో పర్యటిస్తానని, మీ అభిమానం ఎల్లవేళలా ఉండాలని అబివాదం చేసారు.

## సమస్యల పట్ల వెంటనే స్పందించాలి: చైర్మన్ జైపాల్



వైరా, ఏప్రిల్10,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై మున్సిపాల్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వైరా మున్సిపాల్ చైరనమన్ సూతకాని జైపాల్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో చైర్మన్ జైపాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ మున్సిపాల్ అధికారులు ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలని, వేసవికాలం నేపద్యంలో మున్సిపాలిటీలో అనుసరించాల్సిన విధి విధానాలపై ప్రజలకు మరింత దగ్గరై సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. నిత్యం మున్సిపాల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలను కూడా తన దృష్టికి తీసుకురావాలని జైపాల్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

# సర్వ మతాలను గౌరవించే ప్రభుత్వం



### రంజాన్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

సమాజంలోని అన్ని కుల, మతాలవారిని గౌరవించేది తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్‌లోగల జమా మసీద్‌లో సోమవారం రంజాన్ మాసం సందర్భంగా ముస్లీంలకు ప్రభుత్వం అందించినటువంటి కిట్లను ఎమ్మెల్యే సండ్ర పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లీం సోదర, సోదరీమణులకు పండుగ ధనిక, పేద బేధాలు లేకుండా సంతోషంగా జరుపుకునే విధంగా సీఎం కేసీఆర్ బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగ,క్రిస్మస్, రంజాన్ పండుగలకు ఆయా కులాల మహిళలను గౌరవిస్తూ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. జమా మసీదులో 630 మంది ముస్లీంలకు బట్టలు పంపిణీ చేశారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా విఫ్తార్ విందుకు రూ.1 లక్షా 26 వేల 400 మంజూరు చేసిందని, ఇట్టి డబ్బులను జమా మసీదు కమిటీ బాధ్యులు ముక్రం హుసేన్ ఖాతాలోజమ చేయడం జరుగుతుందని ఇట్టి డబ్బులను మండల పరిధిలో ఉన్న అన్ని ఇఫ్తార్ విందుకు పంపిణీ చేయ దం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు,తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ జాన్‌మియా,డీసీసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ రఫి, కౌన్సిలర్స్ ఎస్‌కె. గ్రాండ్ మౌలాలి, చాంద్ ఫాషా, బీఆర్ఎస్ నాయకులు వీరపనేని బాబి, మాధురి మధు,దొడ్డా శ ంకర్‌రావు, ఎస్. హరికృష్ణారెడ్డి, ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్న పొంగులేటి

### -గార్డ్‌ఫాదర్ లాంటి కేసీఆర్‌ను విమర్శిస్తే సహించేదిలేదు -పొంగులేటిపై సంచలన వ్యాఖలు చేసిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

ఏ పార్టీయో , ఏ గుర్తో, ఏ జెండానో దశ, దిశ లేని పోకడతో వెళ్తున్న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార్డ్ ఫాదర్ లాంటి ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్ర స్థాయిలో పొంగులేటిపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాలో ఎప్పుడు పర్యటించినా, పొంగులేటికి ఇచ్చిన అవకాశం జిల్లాలో ఎవరికీ ఇవ్వలేదని, ఎప్పుడు వచ్చినా హెలికాప్టర్‌లో కూడా తీసుకెళ్లి అందళం ఎక్కించారని, ఇన్నేళ్ల పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పొగిడిన పొంగులేటే సోమవారం పార్టీ నుంచి పొంగులేటిని, మరో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులను బహిష్కరించడంతో మతి భ్రమించి పొంగులేటి విమర్శిండాన్ని సండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రిజర్వడ్ నియోజకవర్గాలలో చిన్న చూపు చూస్తూ ఆ ప్రాంతాలలో తమ అభ్యర్థులను ప్రకటించారని, జనరల్ నియోజకవర్గాలలో ప్రకటించే దమ్ము లేదని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ఎద్దేవా చేశారు. పార్టీ ఏదో తెలియకుండా, గుర్తు లేదు, ఎజెండా లేకుండా గ్రామాలలో సమావేశాలలో జరిపి కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తూ జాతీయ పార్టీలు తనను ఆహ్వానిస్తున్నాయని చెప్పుకుంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటి నిలకడ లేని వ్యక్తుల యొక్కమాటలను ప్రజలెవరూ నమ్మేలా లేవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఒక పక్క సీతారామ ప్రాజెక్టు పూర్తవుతుందా అంటూ మరో పక్క అదే ప్రాజెక్టుకు టెండర్లకు వెళ్లావు ఇదేనా నీ రాజకీయ విజ్ఞత అంటూ ఎమ్మెల్యే సండ్ర ఎద్దేవా చేశారు. తాను తెలుగుదేశం పార్టీలో గెలిచినప్పటికీ ఆ పార్టీని వీడి ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లోకి వచ్చినా అవకాశవాదంతో ఎప్పుడు చంద్రబాబు నాయుడిని విమర్శించలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు,డీసీసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ రఫి, కార్యదర్శి మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్స్ ఎస్‌కె. గ్రాండ్ మౌలాలి, చాంద్ ఫాషా, బీఆర్ఎస్ నాయకులు వీరపనేని బాబి, మాధురి మధు,దొడ్డా శంకర్‌రావు, ఎస్. హరికృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ వెంటే ఉంటాం :**

బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ వెంటే మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తోనే మా ప్రయాణం కొనసాగుతుందని వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి,, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జిల్లా కు చెందిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పార్టీ నుంచి బహిస్కరించినంత మాత్రాన ఆయనతో పాటు ఈ మండలంలో ప్రయాణించే వారు ఎవరూ లేరని తామంతా బీఆర్ఎస్‌పార్టీ వైపే మనుగడ కొనసాగిస్తామని మండలానికి చెందిన పలువురు పార్టీ ప్రముఖులు, నేతలు ఈ సందర్భంగా అన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



సత్తుపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల వేసవి తాపాన్ని తీర్చేందుకు గాను ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాటు చేసిన తాగునీటి ఫ్రిజ్‌ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మీతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించి చల్లనినీటిని అందించాలనే ఉద్దేశంతో యాజమాన్యం ఫ్రిజ్‌నుకొనుగోలు చేసి నీటిని అందించడం శుభ పరిణామమని మహేష్ అన్నారు. ప్రయాణికులందరూ ఆర్టీసీ ఆదరిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రయాణికుల కోసం సంస్థ పరంగా అనేక మార్పులు తీసుకొచ్చిన ఎండి సజ్జనార్‌కు ఈ సందర్భంగా డిఎం రాజ్యలక్ష్మీ, చైర్మన్ మహేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఆత్మ డైరెక్టర్ సాంబశివరావు, స్టేషన్ మేనేజర్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, వేణు, నాగు, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, కాంతారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను సందర్శించిన వైరా శాస్త్రవేత్తలు

తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ జె. హేమంత్‌కుమార్, డాక్టర్ కె. రవికుమార్, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జే. హేమంత్ కుమార్ మాట్లాడుతూ వరి పొలాల్లో కాండం తొలిచే పురుగు, మెడ విరుపు తెగులు, సుడి దోమ, కంకి నల్లి ఉధృతిని గమనించడం జరిగిందన్నారు. నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ ఎం. నాగేశ్వరరావు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.




## పేద ముస్లింలకు దుస్తులు పంపిణి



పెనుబల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కానుకగా అందిస్తున్న తోఫా (దుస్తుల పంపిణి) కార్యక్రమాన్ని సోమవారం పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, వియం. బంజర్ గ్రామ సర్పంచ్ భూక్య పంతులి, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావూ నాయక్, వియం. బంజర్ ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, మండల మైనార్టి సెల్ అధ్యక్షులు షేక్ గౌస్, గౌరవ సలహాదారు షేక్ చాంద్‌సాహెబ్, మండల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లిం సోదర సోదరీ మణులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలి



పెనుబల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వమే యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం నాయకుల సోమవారం పెనుబల్లి మండల తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. యాసంగి వరి ధాన్యం కోతలు ప్రారంభమై 15 రోజులు అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన మధ్య దళారీలు అయిన ప్రైవేట్ ధాన్యం వ్యాపారులకే రైతులు అమ్ముకోవల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కన్నా తక్కువకే కొనుగోలు చేస్తున్నారని, ప్రతి బస్తా వరి ధాన్యానికి రూ. 200/-ల నుండి రూ. 300/-ల వరకు రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి బీరెల్లి లాజర్, రైతు సంఘం నాయకులు మాచిబోయిన వెంకట నర్సయ్య, కణితి బాలకృష్ణ, కలకోట భూమయ్య, వల్లెబోయిన వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహాచారి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా

కల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సత్తెనపల్లి నర్సింహాచారి దశదిన కర్మకు సోమవారం ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సత్యంబాబు, బత్తుల రామారావు, ప్రహ్లాద్, వేపాటి అప్పారావు, పోట్రు చిన్న సత్యం, కొమ్మినేని అప్పారావు, షేక్ లాల్, వీరయ్య, పోట్రు శ్రీను, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, యనుముల రాము, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఎండి. ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జోగ్గూడెంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

కామేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం జోగ్గూడెంలో కంటి వెలుగు శిబిరం సోమవారం ప్రారంభమైంది. స్థానిక సర్పంచ్ జర్పుల భగవాన్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి డాక్టర్ నెల్లూరి చందన, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్ సారథ్యంలో వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ళద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భగవాన్



మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంధత్వాన్ని తరిమేసి అందరికీ వెలుగులు అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.రాజు, నరేందర్‌నాయక్, ఏఎన్ఎంలు ఎస్.రమాదేవి, గీత, ఆప్తాల్మిక్ రాజశేఖర్, హెచ్ఎం జి.విద్యాసాగర్, ఉపాధ్యాయుడు చిలుముల నాగయ్య, పంచాయితీ కార్యదర్శి డి.రమేష్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## మద్యం సిండికేట్ వ్యాపారుల పై చర్యలు చేపట్టండి



నేలకొండపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాల సిండికేట్ వ్యాపారుల పై చర్యలు చేపట్టాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ కార్యదర్శి చిర్రా భిక్షం డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సైకు సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ కార్యదర్శి చిర్రా భిక్షం ఆధ్వర్యంలో ఆపార్టీ ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేసారు. ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య మాట్లాడుతూ నేలకొండపల్లి మండల కేంద్రంలో మూడు మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సిండికేట్‌గా మారి ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా రేట్లు పెంచి మద్యం విక్రయాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే, గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. విచ్చలవిడిగా సాగుతున్న మద్యం వ్యాపారం కారణంగా సామాన్య ప్రజలు మద్యంకు బానిసలుగా మారి ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్‌షాపులను వెంటనే రద్దు చేసి అధిక ధరలకు మద్యం అమ్ముతున్న సిండికేట్ వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పగిడికత్తుల రామదాసు, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 16న అయిదు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నేలకొండపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ఈ నెల 16వ తేదీన నేలకొండపల్లి గ్రామ సమీపం లోని బౌద్ధస్థూపం వద్ద రాయపూడి వెంకటేశ్వర్లు (ఆర్‌వి) మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు ముదిగొండ మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.20,116లు, రూ.15,116లు, రూ.10,116లు అందచేయనున్నట్లు వారు చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనదల్చిన క్రీడాకారులు తమ టీమ్‌ల ఎంట్రీలను తూములూరి డెంటల్ క్లినిక్ డాక్టర్ టి.సీతారాములు, లేదా ఉదయ్ భాస్కర్ ఫ్యాన్సీ, నేలకొండపల్లి అనే చిరునామాకు పంపాలని వారు చెప్పారు.

## పంచాయతీ వర్కర్లకు సొంత పనులను అప్పగించిన సర్పంచ్ నోరు మీదపని ఇన్‌చార్జీ కార్యదర్శి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త): ప్రభుత్వం పంచాయితీ వర్కర్లకు జీతాలు ఇవ్వనందుకే పంచాయితీ వర్కర్లను సొంత పనులకు పురామాయించానని ఆ నిర్ణయం నాకు తీసుకునే అధికారం ఉంటుందని వ్యాఖ్యాలు చేసిన హస్నాబాద్ గ్రామ పంచాయితీ సర్పంచ్‌పై వచ్చిన ఆరోపణలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల కాలంలో పత్రికా రిపోర్టర్ సొంత పనుల్లో గ్రామ పంచాయితీ వర్కర్లని వార్తను వివరించగా ఆ విషయానికి గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్ ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవలు అందించాలని, ఏలాంటి అనుచిత వ్యాఖ్యాలు చేయకూడదని, స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నికైన సర్పంచి సుమారు 5సంవత్సరాలు పూర్తికావస్తున్న గ్రామ అభివృద్ధి లేదని ఆరోపిస్తున్నారు. పంచాయితీ కార్యదర్శి సమయానికి రాకపోవడం ఇన్‌చార్జీ పంచాయితీ కార్యదర్శి కావడంతోయ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్పంచి వింత పోగడలతో పంచాయితీ కార్యదర్శి మౌనంగా ఉంటున్నాడనే ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయితీ వర్కర్‌కి సుమారు రూ. 7వేలు వేతనాలు ఇస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించినప్పటి నుండి వర్కర్లకు వేతనాలు చెల్లిస్తున్నారు. పంచాయితీ సర్పంచ్ వారికి జీతాలు ఇవ్వలేదని ప్రైవేట్ పనులు అప్పగిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్న కొత్తపల్లి బుక్ ఆఫ్ రికార్డ్సులో కృష్ణారావు పేరు నమోదు



కామేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న కొత్తపల్లి కృష్ణారావు వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నారు. దీంతో బుక్ ఆఫ్ రికార్డులో కృష్ణారావు పేరు నమోదు అయింది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీశ్రీ కళావేదిక వారు అంతర్జాతీయ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలను తిరుపతి పట్టణంలో మహతి ఆడిటోరియంలో అంతర్జాతీయ స్థాయిలో 48గంటల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుంచి కొత్తపల్లి కృష్ణారావు కవి సమ్మేళనంలో పాల్గొని టీఎస్ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్, తొలి ప్రపంచ రికార్డ్‌గా అంతర్జాతీయ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పేరు నమోదు చేసుకుని ప్రశంసా పత్రంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు పిల్లంగోళ్ళ లక్ష్మీ, కత్తి మండ ప్రతాప్‌చే వరల్డ్ రికార్డ్ ప్రశంసా పత్రంను పొందారు. వారి నుంచి సన్మానం పొందడం కూడా జరిగింది. కృష్ణారావు తన మిమిక్రీ ద్వారా అక్కడున్న సభికులను కవులను అలరించారు.

## 2వ విడత గొర్రెల పంపిణీకి చర్యలు

కామేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ప్రభుత్వం చేపట్టిన 2వ విడత గొర్రెల పంపిణీ త్వరలోప్రారంభం కానునున్నదని ఎంపీడీవో సిలార్ సాహెబ్, పశువైద్యాధికారి డాక్టర్ గోపీకృష్ణ సోమవారంతెలిపారులబ్దిదారులందరుతమవాటాగా రూ.43, 750లు డీడీ తీసి అందజేయాలని కోరారు. అట్టి డీడీతోపాటు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ సర్టిఫికెట్, బ్యాంక్ ఖాతా జిరాక్సులను వెంటనే ఈ నెల 25వ తేదీలోపు పశువైద్యాధికారికి ఇవ్వవల్సిందిగా కోరారు.

## ఇంటింటికి బిజెపీ కార్యక్రమం

సారపాక, (ప్రభాతవార్త): భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక తాళ్ళ కొమ్మూరు కోయగూడెం గ్రామపంచాయతీలో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్, బూర్గంపహాడ్ ఓబీసీ మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు, పినపాక అసెంబ్లీ ఫుల్ టైమర్ కొండి ప్రభాకర్, సాయికిరణ్, బజరంగ్దళ్ పిచ్చయ్యనాయుడు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా కోలేటి

పినపాక (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్‌ను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నియమించారు. భవాని శంకర్ రేగా కాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతలు చేపట్టిన భవాని శంకర్ ప్రభుత్వ విప్‌ను మణుగూరులోని



ఇల్లెందు సింగరేణి అతిథి గృహం నందు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలకు న్యాయం చేస్తూ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళానని ఆయన తెలిపారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే వీరయ్య



భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త): భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ సరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బలుసు సతీష్, భద్రాచలం పట్టణంలో గల కౌసర్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి బాబాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పొదెం వీరయ్య రానున్న రంజాన్ పండుగకు గాను ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైనిక్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన సిద్ధులుకు ఘనసన్మానం



భద్రాచలం, (ప్రభాతవార్త): శాఖ గ్రంధాలయం భద్రాచలంలో సైనిక్ బోర్డ్ సభ్యులుగా ఎన్నికైన భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ తిప్పన సిద్ధులు నియమించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పన సిద్ధులు మాట్లాడుతూ .. దేశంలోని బోర్డర్‌లో పనిచేసి రిటైర్డ్ అయిన సైనిక కుటుంబాలకు అండగా ఉంటానని, నాపై నమ్మకంతో ఈ యొక్క అవకాశాన్ని ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మానె రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు మాట్లాడుతూ .. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరేలా వారి యొక్క బోధనలు ఉన్నాయని, ఇటువంటి విద్యావంతుడికి ఈ యొక్క సైనిక్‌బోర్డు మెంబర్ రావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బొల్ల రాంబాబు, తాళ్ళ రవికుమార్, చాట్ల రవికుమార్, సీ.హెచ్. సమ్మయ్య, వీ.బీ.చారి, జీ.శంకర్‌రావు, బొట్టు శ్రీను, భూక్యా కృష్ణ, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గం అధ్యక్షులు ఎం.డీ.బషీర్, ఆహ్వాన కమిటీ గ్రంధాలయ చైర్మన్ మామిడిపుల్లారావు, గ్రంధ పాలకులు జానీ పాల్గొన్నారు.

## విస్తృతంగా పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త): భారతీయ జనతా పార్టీ ఓబీసీ మండల కమిటీ అధ్యక్షతన పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి భద్రాచలం ఆదర్శ్ నగర్ కాలనీ, ఒతుల చెరువు ఏరియా, వివిధ కాలనీలలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్, ఎంపీపీ, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి కాసాని శ్రీనివాసరావు, దళిత మోర్చా క్రాంతిబాబు, గిరిజన మోర్చా ఉపేంద్ర, మహిళ నాయకురాలు ఇరగవరపు సమీరా, ఓబీసీ ఉపాధ్యక్షులు రావిరాల శివరామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రెమోచ్చు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్‌లోనే చేపట్టాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**
కార్యాలయాల ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్‌లోనే చేపట్టాలని, మాన్యువల్ ఫైళ్లను అంగీకరించేది లేదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతోవ ఫైళ్ల నిర్వహణ, పాత రికార్డులపై చర్యలు, ఈ-ఆఫీస్, పాత కార్యాలయా ఖాళీ తదితర అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయ ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్ ద్వారా చేపట్టాలని, కాగిత రహిత ఫైళ్లతో భద్రతనే కాక, రికార్డు మార్పు చేయడానికి ఆస్కారం ఉండదని అన్నారు. కొన్ని శాఖల వారు కలెక్టరేట్‌కి సమర్పించే ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారా, మిగతా ఫైళ్లు మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారని, ఇలాకాక, అన్ని ఫైళ్ల ఈ-ఆఫీస్ ద్వారానే చేపట్టాలని ఆయన తెలిపారు. పాత ఫైళ్ల నిర్వహణ విషయంలో ఫైళ్లను విషయాన్ని బట్టి ఎల్డీస్, డీడీస్, ఆర్డీస్‌గా విభజించి సమయానుసారం భద్రత, ఖండనంనకు చర్యలు తీసుకోవాలని, స్వంత భవనాలు కలిగిన కార్యాలయాలు, ఐడీఓసీకి తరలిన నేపథ్యంలో, వారి పాత భవనాలు, ఇతర కార్యాలయాలకు కేటాయింపు చేసినందున, ఆయా కార్యాలయాలు ఖాళీ చేసిన భవనాల్లో కేటాయించిన శాఖలు వెంటనే స్వాధీనం చేసుకొని, కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జీవో 58,59 లపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, దరఖాస్తుల సేకరణ చేయాలని, గ్రామాల్లో ఉన్న డొంకలు, వ్యవసాయ క్షేత్రాల రహదారులపై నివేదిక సమర్పించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుండి మండలాలకు సంబంధించిన రికార్డులు ఇంకా ఉంటే పరిశీలించి చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్‌కు సంబంధించి రికార్డును పూర్తిస్థాయిలో ఐడీఓసీకి తరలించాలని తెలిపారు. ఫర్నీచర్, కంప్యూటర్లు, పనికిరానివి ఏమైనా ఉంటే ఖండనంకు చర్యలు తీసుకోవాలని, మామిడి పండ్లు కార్బైడ్ ద్వారా మగ్గబెట్టే అవకాశాలు ఉన్నందున నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



నిరుపేదలైన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే గిరిజన పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి దరఖాస్తు దారునికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో గిరిజనులు సమర్పించిన అర్జీలలో స్వయం ఉపాధి పథకాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల కొరకు, సబ్సిడీ ద్వారా లభించే ట్రైకార్ రుణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు, బోరు ఏర్పాటు కొరకు, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్ల కొరకు, కిరాణా షాపు, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి, వృతి శిక్షణలు ఇప్పించుట కొరకు, వ్యక్తిగత, భూ సమస్యలు తీర్పుంచుట కొరకు, ఇతర సబ్సీడీ రుణాలు అందించుట కొరకు, గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో గిరిజనుల సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్‌లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ప్రమీల బాయ్, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, సుగుణ, నాగభూషణం, రాజాచార్యులు, బాల మల్లు, రాందాస్, చలపతి రావు, జేడియం హరికృష్ణ పాల్గొన్నారు.



# ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలు అన్ని రకాల సదుపాయాలతో నిర్వహించ బడుతున్నాయని, ఏకలవ్య పాఠశాలలో 6వ తరగతిలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు నిరాటంకంగా ఇంగ్లీష్ మీడియంలో, సీబీఎస్ఈ విధానంలో విద్యాభ్యాసం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే డిజిటల్ విధానం ద్వారా దృశ్య, శ్రవణ పద్దతిలో విదానయబోధన జరుగుతుందని, విశాలమైన తరగతి గదులు, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థిని, విద్యార్థుల పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించేందుకు విద్యాబోధనతో పాటు నాట్యం, సంగీతం, చిత్రలేఖనం నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 20వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గండుగులపల్లి, టేకులపల్లి, పాల్వంచ, ముల్కలపల్లి ఏకలవ్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ నాగేశ్వరరావు, భద్రయ్య, స్వర్ణలత, రాజేష్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణారావులు పాల్గొన్నారు.

# మీకు సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి లేదు



**-కేసీఆర్‌పై అనవసరపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు**
**-తెలంగాణలో అభివృద్ధి జరగలేదనడం విడ్డూరం**
**-మాజీ ఎంపీ పొంగులేటిపై ప్రభుత్వ విప్ రేగా ఆగ్రహం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్10:**
సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లేదని, కేసీఆర్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నేపథ్యంలో వారిని పార్టీ నుండి అదిష్టానం సస్పెండ్ చేసిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌస్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తగూడెంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితిల్లో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంటే పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రం తెలంగాణలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. పార్టీ మారి మాట్లాడాలి తప్ప పార్టీలో ఉంటూ జాతీయ పార్టీ నాయకులు కేసీఆర్‌పై మాట్లాడటం తిన్నింటి వాసాలు లెక్కపెట్టినట్టే అన్నారు. కేసీఆర్ అభివృద్ధి పథకాలు మీకు కనిపించడంలేదా అని అన్నారు. అసలు మీరు ఏ పార్టీలో ఉన్నారో మీకే తెలియకుండా అభ్యర్థులను ప్రకటించుకుంటూ వెళ్తున్నారని విమర్శించారు. తమ అధినాయకుడు కేసీఆర్‌పై అనవసరపు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కీలక పదవులు అనుభవించి అభివృద్ధి జరగలేదని అనడం విడ్డూరంగా ఉందని తీవ్ర స్థాయిలో పొంగులేటిపై రేగా విరుచుకుపడ్డారు. ధనం ఉందని అహంకారంతో మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది నియోజకవర్గాలు గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్‌పై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. మిగతావారిపై కూడా సస్పెండ్ వేటు తప్పదని, త్వరలోనే పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుంటే జరగలేదని చెప్పే వారి మాటలు ప్రజలు నమ్మరన్నారు. ఏ ఎన్నికలు జరిగినా ప్రజలంతా కేసీఆర్ వెంటనే నిలబడ్డారని కొంత మంది వెన్నుపోటుదారులు తప్ప అన్నారు. కేసీఆర్‌పై నిందలు వేసేవారిపై ఎన్నికల్లో ప్రజలు ఏవిధంగా బుద్ధి చెప్పాలో ఆ విధంగా గుణపాఠం చెబుతారన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ డబ్బాలు కొట్టుకోవడం తప్ప మీరు చేసేది ఏమీ లేదన్నారు. రోజు రోజుకి వారి గ్రాప్ పడిపోతుందని, ఏం చేయాలో అర్థం కాక ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఏ పార్టీలోకి పోవాలో తెలియక, అర్థం కాని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, పినపాక నియోజకవర్గ అధికార ప్రతినిధి కొలేటి భవానీశంకర్, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావులు పాల్గొన్నారు.

# పోలీసుల కౌన్సిలింగ్‌లను వ్యతిరేకించండి

**సీపీఐ(మావోయిస్టు) చర్ల -శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట లేఖ విడుదల**



**చర్ల ప్రభాతవార్త:**
ఏప్రిల్ 6న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్‌తో పాటు చర్ల మండలంలోని పోలీసు అధికారులు మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న చర్ల మండలం కామ్రేడ్ యొక్క 16 కుటుంబాలను పిలిచి ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్‌లో మీ పిల్లల్ని సరెండర్ చేయించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఐ (మావోయిస్టు) చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో ఆరోపించారు. సరెండర్ చేయిస్తే రివార్డు, ఇండ్లు, భూములు ఇస్తామని అనేక రకాల మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని చెబుతూ ఇన్ఫార్మర్‌గా తయారు చేసి వారి చావులకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. చర్ల మండలంలోని ఎర్రంపాడు, బూరుగుపాడు, కొన్నెవాయి, కిష్టాపు రంపాడు, రాళ్లపురం, బట్టిగూడెం, చెన్నాపురం, కారకట్‌పాడు లాంటి ఆదివాసీ గ్రామాలను ఇప్పటి వరకు రెవెన్యూ గ్రామాలుగా గుర్తించకపోగా ఈ గ్రామాల నుండి చదువుకునే విద్యార్థులకు కులం, ఆదాయ పత్రాలు ఇవ్వటం లేదని, గత 2 సంవత్సరాలుగా విద్యార్థులు, ఆదివాసీ ప్రజలు కలెక్టర్ కార్యాలయం చుట్టూ, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగినా ఏ అధికారి పట్టించుకోవటం లేదని, పోడు భూముల పట్టాల గురించి ఏ అధికారి పట్టించుకోకపోగా కష్టం చేసి కడుపు మాడుతున్న ఆదివాసీ ప్రజల సమస్యలను పక్కన పెట్టి ప్రజలను పక్క తోవ పట్టిస్తూ మావోయిస్టు పార్టీని నిర్మూలించి అడవి సంపదను దోచి సామ్రాజ్య వాదులను, కార్పొరేట్లకు అప్పగించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల పన్నాగాలు పన్నుతుందని ఆరోపించారు. కూంబిగ్ పేరుతో గ్రామా లను జల్లెడ పడుతూ ప్రజలను సంతకాల పేరుతో పోలీసు స్టేషన్‌కు పిలిచి వారిని భయపెట్టి తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని, రాజ్యం మాటలు వినని వారిని చిత్రహింసలు పెట్టి జైల్లో బంధిస్తున్నారని, పోలీసులు చేస్తున్న కౌన్సిలింగ్ ఇవాళ కొత్తేమి కాదని, ఈ కౌన్సిలింగ్‌ల ద్వారా ప్రజలకు ఒరిగేది ఏమిలేదని, శత్రువు ఎన్ని ఎత్తుగడలు వేసిన ఈ దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం పోరాటాలు, వీరులు పుట్టుకొస్తునే ఉంటారని పేర్కొన్నారు.